స్ట్రాంగ్ రూమ్స్ వద్ద మూడంచెల భద్రతా వ్యవస్థ : సీపీ అంబర్‌కిషోర్‌ఝా



నవతెలంగాణ-వరంగల్

ఈవీఎం స్ట్రాంగ్‌రూమ్స్ వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేసినట్లు వరంగల్ పోలీస్ కమిష నర్ తెలిపారు. నిన్న వరంగల్ పార్లమెంట్‌కు జరిగిన ఎన్నికలకు సంబంధించిన ఏనుమాముల మార్కెట్‌లో ఈవీఎంలను భద్రపర్చిన స్ట్రాంగ్స్ రూమ్‌లను వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్స్ వద్ద భద్రత ఏర్పాట్ల సంబంధించి సమాచారాన్ని సంబంధిత పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం మరింత భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో సమీక్షాచేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మూడంచెల పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం తో పాటు, ఇప్పటికే స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర 144 సెక్షన్‌తో పాటు మూడంచెల భద్రతా వ్యవస్థను అమలు చేస్తున్నామని స్థానిక పోలీసులు, ఆర్మ్‌డ్ రిజర్వ్, కేంద్ర బలగాలు స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద పహారా కాస్తున్నారు. ఎలాంటి ప్రమాదానికి, అగ్నిప్రమాదానికి అవకాశం లేకుండా అగ్నిమాపక పరికరాలను సైతం అధికారులు అందుబాటులో ఉంచా మాన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద 24 గంటలూ సాయుధ రక్షణలో ఉంటుంది, సిసి కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించబడుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. పోలీస్ కమిషనర్ వెంట వెస్ట్‌జోన్ డిసిపి సీతారాం, అదనపు డిసిపి లు సురేష్‌కుమార్, సంజీవ్, ఏసిపిలు దేవేందర్, అనంతయ్య, ఇన్స్‌స్పెక్టర్లు పులిరమేష్, సతీష్, ఆర్‌ఐ స్పర్జన్‌రాజ్ వున్నారు.

ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యవర్గం ఏకగ్రీవం

- కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఫలితాల ప్రకటన నిలిపివేత
- పాత కమిటీకి మళ్లీ పట్టం



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కార్యవర్గానికి జరిగిన ఎన్నికల్లో పోటీదారులు ఎవరు లేనందువల్ల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తాబేలు శ్రీధర్ తెలిపారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ 2023-2026 మూడేళ్ల కాల పరిమితికిగాను ఎన్నికలు నిర్వహించాలని షెడ్యూల్ విడుదల చేశారు .పోటీలో ఉన్న అభ్యర్థులు ఈనెల 12న ఆదివారం ఉపసంహరణ గడువువిధించారు. పోటీలో అన్ని పదవులకు అభ్యర్థులు తప్ప పోటీదారులు లేనందువల్ల నూతన కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ నూతన అధ్యక్షుడిగా బొమ్మినేని రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా మొగిలి చంద్రమౌళి, గౌరవ ప్రధాన కార్యదర్శిగా మాదూరి వేదప్రకాష్, సంయుక్త కార్యదర్శిగా సాగర్ల శ్రీనివాస్, కోశాధికారిగా అల్లె సంపత్ కార్యవర్గ సభ్యులుగా గాజుల సుమన్, కంచె సంతోష్, గౌరీశెట్టి శ్రీనివాస్, కైలాసహరినాథ్, మాదాటి రాజేశ్వర రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలకు సంబంధించిన కేసు రాష్ట్ర హైకోర్టులో ఉన్నందువల్ల కోర్టు ఉత్తర్వుల మేరకు వీరి ఎన్నికను అధికారికంగా ప్రకటించలేకపోతున్నామని ఎన్నికల అధికారి శ్రీధర్ తెలిపారు.

పాత కమిటీ కే పట్టాం ...

వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో పోటీ చేసిన పాత కమిటీనే మళ్లీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. నామినేషన్లు వేసిన వారంతా ఉపసంహ రించుకోవడంతో పాత కమిటీలో కంచె సంపత్ మినహా పాత కమిటీలోని వారే కొత్త కమిటీలో ఉన్నారు. సంపత్ స్థానంలో సంతోష్ అనే కార్యవర్గ సభ్యుడు ఎన్నికయ్యారు.

11 కేవీ విద్యుత్ వైర్‌తగిలి బాలికకు గాయాలు

- విద్యుత్ వైర్లతో పొంచి ఉన్న ప్రమాదం
- తొలగించాలని గ్రామస్తుల వేడుకోలు



నవతెలంగాణ-ఖానాపురం

మేడపై ఉన్న 11 కేవీ విద్యుత్ వైర్ ప్రమాదవశాత్తు తగిలి బాలిక తీవ్ర గాయాల పాలైన సంఘటన మండలంలోని అయోధ్యనగర్‌లో చోటుచేసుకుంది. గ్రామస్తులు అందించిన వివరాల ప్రకారం మేడపై పడుకునేందుకు వెళ్లగా గుగులోతు నిక్షిత ప్రమాదవశాత్తు చేతికి 11 కేవీ విద్యుత్ వైర్‌తలిగి గాయాలపాలైనట్లు తెలిపారు. బాలిక చేతికి తీవ్ర గాయం కావడంతో నర్సంపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి అనంతరం మెరుగైన వైద్యంకోసం హన్మకొండకు తరలించినట్లు వెల్లడించారు. 11 కేవీ విద్యుత్ వైరు గ్రామ స్తుల ఇండ్ల పైనుండి ఉండడంతో పలుసార్లు గ్రామస్తులు ప్రమాదాలకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. గతంలో అందరికీ పెంకుటిల్లు ఉండడంతో11 కేవీ విద్యుత్ వైరు ఇండ్లపై నుండి ఉండేదని తెలిపారు. కానీ ప్రస్తుతం అందరూ స్లాబ్ నిర్మాణం చేయడంతో మేడ పైనుండే విద్యుత్ వైరు ఉండడంవల్ల మేడ పైకి వెళ్లిన వారు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపారు.వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి 11 కేవీ వైర్‌ను తొలగించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

రైల్వేస్టేషన్‌లో గుర్తు తెలియని మృతదేహం లభ్యం



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ రైల్వే స్టేషన్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి మెట్ల కింద మంగళవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది ఉన్నాడని వరంగల్ రైల్వే ఎస్సై ఐలయ్య తెలిపారు. మృతుడు అనారోగ్యం రీత్యాగాని, ఇతర కారణాలతో సహజంగా మరణించినట్లు తెలుస్తుందన్నారు. చనిపోయిన వ్యక్తి వద్ద ఎలాంటి ఆధారాలు, గుర్తింపు కార్డులు గానీ లేవని మృతదేహాన్ని వరంగల్ ఎంజిఎం మార్చరీలో భద్రపరిచినట్లు తెలిపారు. చనిపోయిన వ్యక్తి వివరాలు తెలిసినవారు 9959425483, 8712685858 గల నంబర్లకు సమాచారం అందించాలన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని ఐనపెల్లి గ్రామ హరితమిత్ర రైతు పొదుపు పరపతి, మార్కెటింగ్ సహాయక సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శాఖమూరి హరిబాబు మంగళవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రైతుల సౌకర్యార్థం గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాన్ని రైతుల సద్వినియోగం చేసుకొని నిబంధనలను అనుసరించి ధాన్యాన్ని విక్రయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యడ్ల జగన్మోహన్‌రెడ్డి, సివిల్ సప్లై డిటి స్వప్న, సీఈవో ఆంజ నేయులులతో పాటు సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

వసతిగృహాల సంచాలకులుగా ఆచార్య గాదె సమ్మయ్య

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయ వసతిగృహాల నూతన సంచాలకులుగా ఫార్మసీ విభాగ ఆచార్యులు ఆచార్య గాదె సమ్మయ్యను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఆచార్య సమ్మయ్య ఫార్మసీ విభాగ డీన్‌గా ఉన్నారు. ప్రస్తుత సంచాలకులు ఆచార్య పి.శ్రీనివాసరావు రాజీనామా చేయటంతో ఈ ఖాళీ ఏర్పడింది. ఆచార్య సమ్మయ్య గతంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్‌గా, డాక్టర్ బీఆర్.అంబేద్కర్ స్టడీస్ సెల్ సంచాలకులుగా కూడా పనిచేశారు. ఈ సందర్భంగా ఆచార్య సమ్మయ్య ను పలువురు బోధనా,బోధనేతర సిబ్బంది, పరిశోధకులు అభినందించారు.



అందరి సహకారంతో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

- వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో 68.86 శాతం నమోదు
- మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో 71.85 శాతం
- ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ప్రీ.ప్రావీణ్య, అద్వైత్‌కుమార్‌సింగ్





నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయప్రతినిధి

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో సగటున 68.86 శాతం పోలింగ్ నమోదైందని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. మొత్తం 18,24,466 మంది ఓటర్లకు గాను 12,56,301 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని వెల్లడించారు. ఓటింగ్ లో పాల్గొన్న వారిలో మహిళా ఓటర్ల సంఖ్య 6,29,512 ఉండగా, పురుష ఓటర్లు 6,26,704 మంది, ఇతరులు 85 మంది ఓటు వేశారన్నారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పోలైన ఓటింగ్‌ను పరిశీలిస్తే, స్టేషన్‌ఘన్‌పూర్ అసెంబ్లీ సెగ్మెంట్ లో మొత్తం 2,54,110 మంది ఓటర్లకుగాను 2,00,158 ఓటర్లు (78.77 శాతం) ఓటు హక్కు వినియోగించు కున్నారని, పాలకుర్తి అసెంబ్లీ సెగ్మెంట్ లో 2,55,524 మంది ఓటర్లకుగాను 1,82,515 ఓటర్లు (71.43 శాతం), పరకాల అసెంబ్లీ సెగ్మెంట్‌లో 2,22,383 మంది ఓటర్లకుగాను 1,70,916 ఓటర్లు (76.86శాతం), వరంగల్ పశ్చిమ అసెంబ్లీ సెగ్మెంట్ లో 2,83,446 మంది ఓటర్లకు గాను 1,49,320 ఓటర్లు (52.68 శాతం), వరంగల్ తూర్పు అసెంబ్లీ సెగ్మెంట్ లో 2,58,495 మంది ఓటర్లకు గాను 1,68,234 ఓటర్లు (65.08 శాతం), వర్ధన్నపేట అసెంబ్లీసెగ్మెంట్‌లో 2,73,766 మంది ఓటర్లకు గాను 1,97,763 ఓటర్లు (72.24శాతం), భూపాలపల్లి అసెంబ్లీ సెగ్మెంట్‌లో 2,76,752 మంది ఓటర్లకు గాను 1,87,395 ఓటర్లు (67.71 శాతం) తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని కలెక్టర్ వివరించారు.

అందరి సహకారంతో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రశాంత వాతావరణంలో సాఫీగా పోలింగ్ ప్రక్రియ ముగిసిందని, ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ ప్రక్రియ సక్రమంగా, సజావుగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగానికి సహకరించిన ఓటర్లకు, ప్రజలకు భాగస్వాములైన అధికార యంత్రాంగాన్ని కలెక్టర్ అభినందించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో సహకరించిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు, ఎన్నికల సమాచారం ఎప్పటికపుడు ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవేసిన మీడియా ప్రతినిధులను కలెక్టర్ అభినందించారు.

పార్లమెంట్ పోలింగ్ ప్రక్రియ ప్రశాంతం

ఎన్నికల రిటర్నింగ్ అధికారి అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ 7 నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని పార్లమెంట్ ఎన్నికల రిట ర్నింగ్ అధికారి అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. 101-డోర్న కల్ ,102-మహబూబాబాద్, 103-నర్సంపేట నియోజకవర్గంలో సాయంత్రం 6 వరకు పోలింగ్ నిర్వహించడం జరిగిందని 109-ములుగు,110-పినపాక,111-ఇల్లందు, 119 -భద్రాచలం నియోజకవర్గాలలో సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని అన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుటకు సహకరించిన ఓటర్లకు , అధికార యంత్రాంగానికి, సహకరించిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు అభినందనలు తెలిపారు. 7 నియోజక వర్గాల ఈవీఎంలను పోలీస్ భద్రతతో సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలో భద్రపరిచామని జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు.

ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో 68.86 శాతం పోలింగ్

వరంగల్ : వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం లోక్‌సభ స్థానానికి సోమవారం జరిగిన ఎన్నికల పోలింగ్ కు సంబంధించిన 7 అసంబ్లీ సెగ్మెంట్లలో 68.86 శాతం పోలింగ్ అయ్యిందని రిటర్నింగ్, జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య అన్నారు. ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల అయిన పాలకుర్తి, స్టేషన్ ఘన్పూర్, వరంగల్ పశ్చిమ, పరకాల, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, భూపాలపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ల ఈవీఎం మెషిన్లను ఏనుమా ముల మార్కెట్ లోని స్ట్రాంగ్ రూమ్ లో సీల్ వేసి భద్రపరచడం జరిగిందన్నారు.వరంగల్ లోక్‌సభ స్థానానికి మే 13న జరిగిన పోలింగ్‌కు సంబంధించిన ఈ వీ ఎం యంత్రాలను ఏనుమాముల మార్కెట్‌లోని స్ట్రాంగ్ రూమ్ లలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ జనరల్ అబ్జార్వర్ బండారు స్వాగత్ రణ్వీర్‌చంద్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సంబంధిత ఏ ఆర్‌ఓ లతో కలసి స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచి సీల్ వేయడం జరిగిందని తెలిపారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ లకు సిఆర్‌పిఎఫ్ పోలీస్ సిబ్బందితో రౌండ్‌ది క్లాక్ నిరంతర రెండంచల భద్రత పర్యవేక్షణ ఉంటుందని అన్నారు.

ఏనుముల వ్యవసాయ మార్కెట్ యార్డులో వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధి లోని అన్ని స్ట్రాంగ్ రూం లకు సంబంధించి పోలైన ఈవీఎం లను ఎన్నికల సాధారణ పరిశీ లకులు, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీల్ వేయడం జరిగిందని దీనితో పాటు పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూం నకు కుడా సీల్ వేయడం జరిగిందని, ఎన్నికలకు సంబంధించిన పేపర్ మెటీరియల్‌కు చెందిన స్క్రూటినీ రిపోర్ట్‌లు, స్టాట్యూటరీ రిపోర్ట్‌లు ఎన్నికల పరిశీలకుల సమక్షంలో సీల్ వేశామన్నారు. మంగళవారం ఎలక్షన్ పేపర్ స్ట్రాంగ్‌రూంను ఓపెన్‌చేసి అబ్జార్వర్ అభ్యర్థుల తరపున వచ్చిన ప్రజా ప్రతినిధుల సమక్షంలో స్క్రూటినీ చేయడం జరిగిందని వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధి లోని ఆయా అసెంబ్లీ సెగ్మెంట్ లలో అతి ఎక్కువ అతి తక్కువ పోలింగ్ జరిగిన పోలింగ్‌కేంద్రాలు, ఈవీఎం లు, రీప్లేస్మెంట్ జరిగిన బూత్‌లువంటి వాటిని స్క్రూటిని చేసి పరిశీలించడం జరిగిందని, అన్ని అంశాలు కూడా ఏలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సాఫీగా, విజయవంతం గా జరిగాయని నిర్ధారణకు రావడం జరిగిందన్నారు.

అన్ని గణాంకాలు సరిపోవడంతో ఎక్కడ కూడా రీ-పోలింగ్‌కు అవకాశం లేదని వరంగల్ పార్లమెంట్ పరిధి లో ఎలాంటి రీ-పోలింగ్ కు అవకాశం లేకుండా ఎన్నికలు పూర్తి చేయడం జరిగిందని, పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో మొత్తం 68.86శాతం పోలింగ్ నమోదు కావడం జరిగిందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారిగా నమోదైన శాతం కూడా వెల్లడి స్తామని చెప్పారు.ప్రతి స్ట్రాంగ్ రూం కు ఒక గార్డ్ ఉంటారని, వారిచే లాగ్ బుక్, నిర్వహించబ డుతుందని, స్ట్రాంగ్ రూంఆవరణలో ఎవరికి అనుమతి ఉండదని, అభ్యర్థులు వారి తరపున వచ్చే ఏజెంట్‌లకు ప్రత్యేక రూం ఏర్పాటు చేసి అక్కడ వరంగల్ పార్లమెంట్ కు చెందిన 7 అసెంబ్లీ నియోజక వర్గాలకు చెందిన స్ట్రాంగ్ రూంల సిసి ఫుటేజీ లను పెద్దతెరలు (స్క్రీన్ లు)ఏర్పాటు చేసి ప్రదర్శించడం జరుగుతున్నదని తెలిపారు. అభ్యర్థులు వారి ఏజెంట్లు 24 గంటలు ఆ ఫుటేజీ లను పరిశీలించవచ్చు నని పోలీసుల సమక్షంలో ఇన్నర్ పెరిమీటర్ వరకు వారికి పోలీస్ ఎస్కార్ట్‌తో పరిశీలించవచ్చునన్నారు. ఈ విషయంలో ఎలాంటి సందేహాలు భయాందోళన లు అవసరం లేదని రిటర్నింగ్ అధికారి తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాధికాగుప్తా,ఏఆర్‌ఓలు అశ్విని తానాజీ వాకడే, డి ఎస్ వెంకన్న, రోహిత్ సింగ్, నారాయణ, వెంకటయ్య, మంగీలాల్, సీదం దత్తు, తహాశీల్దార్లు, డీటీలు, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర సాయుధబలగాల అధికారులను సత్కరించిన సీపీ



నవతెలంగాణ-వరంగల్

పార్లమెంట్ ఎన్నికల పురస్కరించుకొని ఎన్నికల బందోబస్తు విధులు నిర్వహించి తిరిగి స్వస్థలాలకు తిరిగి వెళుతున్న కేంద్ర సాయుధ బలగాలకు చెందిన అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అంద జేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ స్థానిక పోలీసులతో పాటు కేంద్ర సాయుధబలగాలు సమన్వయం కల్పి పనిచేయడం ద్వారా ఎలాంటి సంఘటన జరగకుండా పూర్తిస్థాయిలో ప్రశాంతమైన వాతవరణంలో ఎన్నికలు నిర్వహించబడ్డాయన్నారు.

ఎన్నిక ప్రశాంతంగా నిర్వహించడంలో బందోబస్తు విధులు నిర్వహించిన సిఆర్‌పిఎఫ్ అధికారులు, సిబ్బందికి పోలీస్ కమిషనర్అభినందించారు. పోలీస్ కమిషనర్ సత్కరించివారిలో సనతోదేవి, సోమిత్ భగత్, శరత్నాథ్, సంజయ్కుమార్, అనీష్, రాంనారాయణ బిస్వాస్, రాంకుమార్‌సా,బాధు,రాంచంద్ర సింగ్ తదితరులు వున్నారు.

ఈ కార్యక్రమములో స్పెషల్ ఏసీపీ, జితేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ పాల్గొన్నారు.

డాక్టర్ బుర్ర రాములు ఆశయాలను కొనసాగించాలి

- పడమర కోటలో రాములు 13వ యాది సభ



నవతెలంగాణ-కాశిబుగ్గ

హక్కుల సారధి డాక్టర్ బుర్ర రాములు ఆశయాలను కొనసాగించాలని మానవ హక్కుల వేదిక సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఖిలా వరంగల్ పడమర కోటలో మంగళవారం హెచ్ ఆర్ ఎఫ్ జిల్లా నాయకుడు బండి కోటేశ్వరరావు అధ్యక్షతన డాక్టర్ బుర్ర రాములు 13వ యాది సభ నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన మానవహక్కులవేదిక రాష్ట్ర కార్యదర్శి హరికష్ణ, ఉపాధ్యక్షుడు బాధవత్ రాజు, టిపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు మైస శ్రీనివాస్, కడారి భోగేశ్వర్, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తీగల జీవన్ సీనియర్ జర్నలిస్టు రవి, న్యూ డెమోక్రసీ నాయకులు రాచర్ల బాలరాజు, తదితరులు రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజెపి ఆర్ఎస్ఎస్ లు ప్రజల మధ్య మతపర వైశ్యామ్యాలు రెచ్చగొట్టి హిందూ ధర్మ సంస్కృతి పేరుతో మనువాద భావజాలాన్ని ప్రజలపై బలవంతంగా రుద్దుతుందన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలపై దాడులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ ల నుండి రాజ్యాంగ ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకోవడానికి అందరం కల్సికట్టుగా పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక నాయకులు పాలకుర్తి సత్యానారాయణ, యాదగిరి, దిలీప్, శ్రీనివాస్, రాజేష్, వివిధ సంఘాల నాయకులు నళిగంటి రత్నమాల, గంగుల దయాకర్, విజయ పాల్, ఐలయ్య, బికే చంద్రమౌళి, మైధం సంజీవ, రాములు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ చిలువేరు రాజ్ కుమార్ కి సన్మానం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయంలోని చరిత్ర, టూరిజం డిపార్ట్‌మెంట్ అధిపతిగా నియమకమైన డాక్టర్ చిలువేరు రాజ్‌కుమార్‌కు మంగళవారం కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం ప్రతినిధులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్, ఉపాధ్యక్షులు డాక్టర్ టి.నాగయ్య, డాక్టర్ గడ్డం కృష్ణ, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ మధుశ్రీ, రాజన్ బాబు, డాక్టర్ బ్రహ్మయ్య, డాక్టర్ కుమార్, డాక్టర్ బి.శ్రీధర్, డాక్టర్ సంకినేని వెంకన్న, డాక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



నల్లబెల్లి మండలంలో గాలివాన బీభత్సం





- చేతికదిన పంట తడిసి రైతుల ఆవేదన
- ఇండ్లు కూలి నిరాశ్రయులైన బాధితులు





నవతెలంగాణ-నల్లబెల్లి

గాలివాన బీభత్సానికి మండలంలోని పలు గ్రామాలలోని రైతులు అకాల వర్షంతో చేతికంది పంట తడిసి ముద్ద అవడంతో ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని గుండ్లపహాడ్ గ్రామానికి చెందిన బైరుపాక సుధాకర్, తాటికాయల సూరయ్య గాలివాన బీభత్సనికి ఇంటి పై కప్పు కూలిపోవడంతో నిరాశ్రయులయ్యారు. మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ముందు ఉండే రేకులు కులాయి. ఆ ప్రాంతంలో ఎవరు లేకపోవడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు. గాలివాన బీభత్సంతో విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో చీకట్లలో గ్రామాలు ఉన్నాయి. ఇండ్లు కూలిపోయి నిరాశ్రయులైన బాధితులకు, అంతా నష్టపోయిన రైతులను, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని అయోధ్యపురం, తీగల వేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మహబూబాబాద్ డిప్యూటీ డిఎంహెచ్ఓ ఎ.అంబరీష మంగళవారం తనిఖీ చేశారు. మొదట అయోధ్యపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సందర్శించే పలు రికార్డులను పరిశీలించారు నేషనల్ ప్రోగ్రామ్స్ సజావుగా సాగే విధంగా చూడాలని ఆదేశించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని పరిశీలించారు . ఆరోగ్య మహిళా కార్యక్రమంలో వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలు గురించి గ్రామస్థాయిలో అవగాహన పెంపొందించాలన్నారు. తీగల వేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా సాధారణ ప్రసవాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు వైద్యసిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు.



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య శాఖలో అందిస్తున్న పలు సేవలను ప్రజలకు అందేవిధంగా వైద్య సిబ్బంది కృషిచేయాలన్నారు.

తదుపరి తీగలవేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గాజులగట్టు గ్రామంలోని అయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను తనిఖీ చేశారు. వైద్య సిబ్బందితో మాట్లాడారు పలు సూచనలు ఇచ్చారు.

వేరువేరుగా జరిగిన ఈ తనిఖీ కార్యక్రమంలో అయోధ్యపురం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి యమున , ఎంసిహెచ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి దేవేందర్, ఆర్ బి ఎస్ కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పుష్పలత, సిహెచ్ఓ కృష్ణార్జున, సబ్ యూనిట్ ఆఫీసర్ పడ్డబోయిన శ్రీనివాస్ గ, పి హెచ్ ఎస్ కోమల, సూపర్వైజర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. తీగలవేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాంబాబు, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు

లాఠీచార్జి చేయించిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-హనుమకొండ



నారాయణఖేడ్‌అసెంబ్లీ సెగ్మెంట్ ప్రాంతంలో ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు తమకు రావాల్సిన ఐదు రోజుల భత్యం రాష్ట్ర వ్యాప్తంగా ఏకరీతిగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న వారిపై అమానుషంగా, అమానవీయంగా రెండురోజులు ఓపికతో విధులు నిర్వహించిన వారిపై ప్రభుత్వం పోలీసులతో లాఠీ చార్జి చేయిచడాన్ని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు జి.వెంకటేశ్వర్లు, పూజారి మనోజ్‌లు తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు న్యాయంగా తమకు రావాల్సిన వేతనబకాయలు ఇవ్వాలని శాంతియుతంగా అడుగుతున్న వారిపై పోలీసుబలగాలు విచక్షణారహితంగా ప్రవర్తించడం దారుణమన్నారు. ఎన్నికల విధులపట్ల ఎంతో అంకిత భావంతో పనిచేస్తారని పొగిడిన అధికారులే, పనులు ముగించుకున్నాక దాడులు చేయించడం దారుణమన్నారు. ఈ ఘటనను ఖండిస్తూ, గొడవకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు.

మండలంలో 76.72 శాతం పోలింగ్

నవతెలంగాణ-ఆత్మకూరు

పార్లమెంట్ ఎన్నికలు ఆత్మకూరు మండల కేంద్రంలో తో పాటు ఆయా గ్రామాల్లో ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. మండలంలోని 16 గ్రామాల్లోని 32 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 29082 ఓటర్లు ఉండగా. సాయంత్రం 6గంటల వరకు 22310 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 76.72శాతం పోలింగ్ నమోదుఅయిందని. అందులో పురుషులు 11012, మహిళలు 11298 గా ఉన్నారని అధికారులు తెలిపారు. మండలంలోని గ్రామాల వారిగా నమోదైన పోలింగ్ శాతాలు హౌజుబుజుర్గు 80.3శాతం, కటాక్షపూర్ 79.29శాతం, తిరుమలగిరి 81.6శాతం, కొత్తగట్టు 85.67శాతం, చౌళ్ళపల్లి81.9శాతం, కామారం79.0శాతం, అక్కంపేట 82.4శాతం, నాగయ్యపల్లి 88.4శాతం, మలకపేట 80.4శాతం, పెద్దాపూర్ 82.3శాతం, నీరుకుళ్ల 72.6 శాతం, పెంచికలపెట 77.1శాతం, శాతం గుడెప్పహడ్ 79.9 శాతం, ఆత్మకూర్ 73.95 శాతం, అగ్రంపహడ్ 83.1శాతంతో మొత్తం 76.72 శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

అత్యాచారం కేసులో నాలుగేళ్ల జైలు శిక్ష

నవతెలంగాణ-కమలాపూర్

మైనర్ బాలికపై రేప్ కేసులో నిందితుడికి నాలుగేళ్ల జైలు శిక్ష, రూ.4 వేల జరిమానా విధించినట్లు సీఐ హరికష్ణ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వంగపల్లి గ్రామానికి చెందిన ఎలబోయిన గణేష్ అనే వ్యక్తి మైనర్ బాలికపై అత్యాచారం చేయడంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన ఎస్ఐ సందీప్, సిఐ సూర్య ప్రకాష్ చార్జిషీట్ కోర్టులో ఫైల్ చేయగా ఇరువురి వాదనలు విన్న ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జీ హన్మకొండ అపర్ణ దేవి నిందితునికి నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష, రూ.4 వేలు జరిమానా విధించారు. ఈ కేసును వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజమల్లారెడ్డి ఈ కేసులో నిందితుడికి శిక్ష పడటంలో తన వంతు కృషి చేసిన కోర్టుకానిస్టేబుల్ అరుణ్ ని పలువురు అభినందించారు. ఈ కేసులో బాధితురాలుకి రూ.50 వేల పరిహారం మంజూరు చేసినట్లు కమలాపూర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ హరికృష్ణ తెలిపారు.

మహిళా పీజీ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ మధుశ్రీ




నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సుబేదారి లోని కాకతీయ విశ్వవిద్యాలయ మహిళా పిజి కళాశాల నూతన ఇంచార్జ్ ప్రిన్సిపాల్‌గా ఆ కళాశాల కంప్యూటర్ సైన్సువిభాగ ఒప్పంద అధ్యాపకురాలు డాక్టర్ జి.మధుశ్రీ ని నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లా రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. డాక్టర్ మధుశ్రీ విశ్వవిద్యాలయంలో 2007వ సంవత్సరంలో కంప్యూటర్ సైన్సు విభాగంలో ఒప్పంద అధ్యాపకురాలుగా పనిచేశారు.24 పరిశోధన పత్రాలు వివిధ జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో సబ్మిట్ చేశారు. 4 పుస్తకాలకు రచయత గా ఉన్నారు. ప్రస్తుత ప్రిన్సిపాల్ డాక్టర్ బీఎస్ఎల్.సౌజన్య నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. డాక్టర్ మధుశ్రీ ఒక జాతీయ సదస్సుకు డైరెక్టర్ గా కుడా వ్యవహరించారు పలువురు బోధనా, సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు మధుశ్రీని అభినందించారు.

పరిశోధకురాలు ఎం.వసుధకు డాక్టరేట్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ విశ్వవిద్యాలయ మైక్రో బయాలజీ విభాగ పరిశోధకురాలు ఎం.వసుధకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్. నరసింహాచారి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ ఎం.వసుధ 'జెనిటిక్ ట్రాన్స్ఫర్మేషన్ అఫ్ టమాటో విత్ టూ కన్ఫెర్ రెసిస్టన్స్ టూ ఫంగల్ డిసీజేస్' అనే అంశంపై ఆచార్యులు డాక్టర్ పి.వెంకటయ్య పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. హనుమకొండకు చెందిన డాక్టర్ వసుధను పలువురు బోధనా, సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందిచారు.

ఈనెల 30 వరకు కార్పొరేట్ కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

- **జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి తుల రవి**

నవతెలంగాణ-ములుగు

2024-25 విద్యా సంవత్సరంలో కార్పొరేట్ కళాశాలలలో ప్రవేశానికి పదో తరగతి 7.0 జీపీఏ, ఆపై సాధించిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివద్ధి అధికారి తుల రవి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీహెచ్‌సీ, మైనారిటీ విద్యార్థులు సంబందిత ధృవపత్రాలతో http:///.telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్‌లో ఈ నెల 30వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలకు సంబందించిన విద్యార్థులు మాత్రమే ఇందుకు అర్హులని పేర్కొన్నారు. జూన్ 3న విద్యార్థుల ఎంపిక, జూన్ 6న విద్యార్థుల ధృవపత్రాల పరిశీలన ఉంటుందని తెలిపారు.

పోలింగ్ ముగిసింది లెక్కింపు మిగిలింది



- **గెలుపుపై ఎవరి ధీమా వారిదే**
- **జూన్ 4 వరకు టెన్షన్‌లో అభ్యర్థులు**

నవతెలంగాణ-హన్మకొండ

నోటిఫికేషన్ వెలువడిన నాటి నుండి పోలింగ్ ముగిసే వరకు హోరాహోరిగా సాగిన పరస్పర విమర్శలు, ప్రచార, ప్రలోభాలు, హామీల పర్వం ముగిసింది. ఏప్రిల్ 25 నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన నుండి ఎన్నికల వరకు ప్రతిరోజు ప్రచారంలో బిజీగా గడిపిన ప్రధాన పార్టీల అభ్యర్థులు సోమవారం పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో ఊపిరి పీల్చుకున్నారు. దాదాపు 15 రోజులపాటు వరంగల్ పార్లమెంటు పరిధిలో తమ పార్టీ అధినేతల కార్నర్ మీటింగులు బహిరంగ సభలతో క్షణం తీరిక లేకుండా బిజీబిజీగా గడిపి సోమవారం పోలింగ్ డే రోజు రాత్రి వరకు పోలింగ్ సరళిని పరిశీలించి సేద తీరిన అభ్యర్థులు మంగళవారం నుండి ఏయే డివిజన్‌లో ఎవరికి ఎన్ని ఓట్లు పడ్డాయో పోస్టుమార్టం చేసే పని లో నిమగ్నమయ్యారు.

అధికార పార్టీ ఎమ్మెల్యేల అండ, తండ్రి చరిష్మాతో గెలుపు ధీమాలో డాక్టర్ కడియం కావ్య

గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారం కోల్పోయినా స్టేషన్ ఘనపూర్‌లో ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వద్ద పట్టుబట్టి తన కుమార్తెకు వరంగల్ పార్లమెంటు టికెట్ సాధించుకున్న రెండు రోజులకే అందరి అంచనాలను తలకిందులు చేస్తూ కాంగ్రెస్ పార్టీలో తన కూతురితో పాటు చేరిన కడియం శ్రీహరికి బీఆర్ఎస్ నాయకులు, బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ లతో పాటు మంద కృష్ణ మాదిగ రూపంలో వస్తున్న విమర్శల తాకిడితో ఖంగుతున్నారు. సోషల్ మీడియాలో కూడా తీవ్రమైన దుమారం చెలరేగడంతో ఒక దశలో తీవ్ర నిరాశకు లోనయ్యారు. చివరికి ఇండియా కూటమిలో భాగస్వాములైన సీపీఎం, సీపీఐ నాయకులు ప్రచారాన్ని తమ భుజాలపై వేసుకుని హంటర్‌రోడ్డులోని డీకన్వెన్షన్ హాల్లో భారీ సమావేశాలు నిర్వహించి ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మరిచారు. ఎన్నికల నాటికి కాంగ్రెస్ పార్టీ పుంజుకుని గెలుపు బాటలో ముందంజలో ఉంది.

రైతులు, మహిళలపై ఆశలు పెట్టుకున్న బీఆర్ఎస్

మూడు ప్రధాన పార్టీలకంటే ముందే కడియం కావ్యకు టికెట్ కేటాయించి ధీమాగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కుమార్తె డాక్టర్ కావ్యతో కలిసి షాక్ ఇస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆర్ డైలమాలో పడ్డారు. చివరకు తాటికొండ రాజయ్యకు టికెట్ కేటాయించినట్లు భావించినా చివరి నిమిషంలో తమ ఉద్యమ సహచరుడు హనుమకొండ జెడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ కేటాయించి కడియం శ్రీహరికి సవాల్ విసిరారు. అసలు పోటీలో ఉంటుందా ? ఉండదా ? అని భావించిన బీఆర్ఎస్ కేసీఆర్ హనుమకొండ చౌరస్తాలో జరిపిన కార్నర్ మీటింగ్ తో తిరిగి పోటీలో నిలదొక్కుకుంది. చివరికి పోలింగ్ రోజున అధికార పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో విఫలమై కరెంటు, నీళ్ల విషయంలో రైతులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని వారు మాకు ఓట్లు వేశారని వారి ఓట్లతో మేమే గెలుస్తామని ధీమాలో ఉన్నారు .

మోడీ చరిష్మాతో గెలుస్తామనే ధీమాతో బీజేపీ

గత పదేళ్లుగా తెలంగాణలో పట్టు సాధించాలని తీవ్ర ప్రయత్నం చేస్తున్న బీజేపీకి ఈసారి వరంగల్ పార్లమెంట్ స్థానంలో గెలవాలని తమ పార్టీలో బలమైన అభ్యర్థులను కాదని ఏరికోరి బీఆర్ఎస్ పార్టీ నుండి అరువు తెచ్చుకొని పార్టీ టికెట్ కేటాయించిన ఆరూరి రమేష్ మీదనే ఆధారపడి ప్రచారం చేసింది. బీజేపీఈసారి మోడీ చరిష్మా ప్రధానంగా యువత, కొత్త ఓటర్లు పెద్ద ఎత్తున మాకే వేశారని ఈసారి ఎలాగైనా గెలుస్తామని ధీమాతో ఉన్నారు.

ఇలా మూడు ప్రధాన పార్టీ అభ్యర్థులు ఎవరికి వారే మేమే గెలుస్తామనే ధీమాతో ఉన్నారు, ఇది ఏమైనా విజయం ఎవరిని వరుస్తుందో జూన్ 4వ తేదీ వరకు వేచి చూడాల్సిందే అప్పటివరకు అభ్యర్థులు టెన్షన్‌లో ఉండాల్సిందే.

ప్రశ్నించే గొంతుకు ఒకసారి అవకాశం ఇవ్వండి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పట్టభద్రుల సమస్యలపై ప్రశ్నించే గొంతుకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతునివ్వాలని వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి మంగళవారం వరంగల్ లోని రీజనల్ లైబ్రరీ, సెంట్రల్ లైబ్రరీలను సందర్శించి పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న పట్టభద్రులను కలిసి ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా సెంట్రల్ లైబ్రరీలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అత్యంత సామాన్య కుటుంబం నుండి వచ్చిన నాకు విద్యార్థుల, నిరుద్యోగుల సమస్యలు తెలుసునన్నారు. జీవో 46రద్దు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ హామిని నెరవేర్చే దాక విద్యార్థుల పక్షాన యుద్ధం చేస్తానని పేర్కొన్నారు. విద్యార్థి నిరుద్యోగులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలపై పోరాడుతూనే పరిష్కారం దిశగా కృషి చేస్తానని, రాబోయే వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. హన్మకొండలోని ఎల్ఐసి కార్యాలయం పోస్టాఫీసు, కార్యాలయంలో ఉద్యోగులను కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. పట్టభద్రులు విజ్ఞతతో ఓటు వేస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. గతంలో ఎమ్మెల్సీగా చుక్కా రామయ్య, రాజును, ప్రొఫెసర్ నాగేశ్వర్ , రాజేశ్వర్‌రావు, దిలీప్ కుమార్, పల్లా రాజేశ్వర్ రెడ్డిలు ఎమ్మెల్సీలుగా ఎన్నికయ్యారని ఈ తీర్పులు చూస్తే గ్రాడ్యుయేట్‌లు ఎవరిని కోరుకుంటున్నారో స్పష్టమవుతుందన్నారు. అధికార పార్టీఅభ్యర్థి గెలిపిస్తే అభ్యర్థికే ఉపయోగం ఉంటుంది. ఆయనకు నిరుద్యోగుల గురించి మాట్లాడే దైర్యం ఉందా, ప్రభుత్వాన్ని నిలదీస్తాడా ? అని ప్రశ్నించారు. ఉద్యోగాల గురించి నిలదీసే అడిగే అవకాశం ఉండదు. నేను వారితో మమేకమైన వ్యక్తిగా తెలుగుకోగలను. ప్రతిపక్ష అభ్యర్థిని గెలిపిస్తే ఖచ్చితంగా అధికారపార్టీని నిలదీస్తాడు. ప్రజల్లో ఉండే వ్యక్తిని గెలిపించాలి తప్ప నాలుగు గోడల మధ్య ఉండి స్క్రిప్ట్ చదివే వాళ్లను గ్రాడ్యుయేట్ లు అర్భుడిగా భావిచంరని వారికి నీళేదో పాలేదో తెలుసునని అన్నారు.సాధారణ ఎన్నికలతో పోలిస్తే ప్రత్యేకమైన ఎంతో ప్రాముఖ్యతతో కూడుకున్నటువంటిది ఎందుకంటే ఇందులో కేవలం విద్యావంతులు గ్రాడ్యుయేట్స్ మేధావులు మాత్రమే ఓట్లు వేస్తారు వాళ్లకు మాత్రమే ఎన్నికల్లో పాల్గొనేటువంటి అర్హత ఉంది కాబట్టి తప్పకుండా ఒక విచక్షణతో ఓటేస్తారని భావిస్తాను.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్ రవి నాయక్, బీఆర్ఎస్‌వీ కొమురన్న, జెట్టి రాజేందర్, పిన్నింటి విజయ్ తదితరులు ఉన్నారు.

దామెర మండలంలో పోలైన ఓట్లు

నవతెలంగాణ-దామెర

13న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మండలంలో 14 గ్రామాల్లో మొత్తం 21,684 ఓటర్లు ఉండగా అందులో 17,830 మంది ఓటర్లు తమ ఓటు హక్కును విని యోగించుకున్నారు గ్రామాల వారిగా పరిశీలించినట్లయితే దామెర 2997, ఊరుగొండ 2564, పులకుర్తి1938, కోగీలవాయి1733, లాదెళ్ల 1639, సింగరాజు పల్లి 911, ముత్యాలపల్లి936, తక్కలపాడు852, ఒగ్లాపూర్653, దుర్గంపేట632, దమ్మన్న పేట511, సీతారాంపురం420, వెంకటాపూర్ 446, పసరుగొండ 1598, ఓట్లు పోలయ్యాయి. మొత్తంగా పరిశీలించినట్లయితే 82శాతం పోలైనట్లు ఈ ఎన్నికలు మండలంలో ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై కొంక అశోక్ ఆధ్వర్యంలో పోలీసులు ముందు జాగ్రత్తలు తీసుకున్నారు.

విద్యుద్ఘాతంతో ఆరు మేకలు మృతి

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని నేరేడుపల్లె గ్రామంలో బండి రవికి చెందిన 6 మేకలు ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభం స్టే వైరుకు తాకి అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. రవి తనకున్న మేకలను గ్రామ శివారులో మేపుతుండగా గోవా శంకర్ బావివద్ద విద్యుత్ స్తంభానికి ఉన్న స్టే వైర్ పక్కన మేకలు వేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై 6 మేకలు అక్కడికక్కడే మృత్యువాతపడ్డాయి. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ యూత్ నాయకుడు సూర భాస్కర్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ సరఫరా నిలిపివేశారు. మేకలు మృత్యువాతతోరూ.1.20 లక్షల నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు రవి కోరారు.

ఎంపీ ఎన్నికల్లో ఇండియా కూటమిదే విజయం

నవతెలంగాణ-హన్మకొండ



వరంగల్, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో వామపక్షాల మద్దతుతో పోటీ చేసిన ఇండియా కూటమి అభ్యర్థులు భారీ మెజారిటీతో విజయం సాధించబోతున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలు ప్రజాస్వామ్యవాదులకు, మతోన్మాదులకు మధ్య జరిగాయని అన్నారు. విప్లవాలకు,వామపక్ష శక్తులకు నిలయమైన ఉమ్మడి వరంగల్ జిల్లాలో మతోన్మాదులకు చోటు లేదని ప్రజలు మరోసారి నిరూపించారన్నారు. ప్రజల అభివృద్ధి పట్టించుకోకుండా యువకులకు,మహిళలకు, విద్యార్థులకు, రైతులకు ఏం చేశారో చెప్పకుండా కేవలం మతం, కులం పేరుతో ప్రజలను రెచ్చగొట్టి ఓట్లు దండుకోవాలని చూసే వారికి ఈ ఎన్నికలు ఒక గుణపాఠం అని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు రావాల్సిన విభజన హామీలైన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ, పారిశ్రామిక కారిడార్ లాంటి హామీలు అమలు చేయకుండా బీజేపీ మోసం చేసిందని అన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ రక్షణ కోసం, నియంతత్వాన్ని ఓడించాలని ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా మాజీ కార్య దర్శి సిరబోయిన కర్ణాకర్, ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, వేల్పుల సారంగపాణి, ఏశబోయిన శ్రీనివాస్, బాషబోయిన సంతోష్, బత్తిని సదానందం తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- **పర్యావరణ వ్యవస్థాపకులు దామోదర్**



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా


హనుమకొండ నగరంలోని పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరిపై బాధ్యత కలిగి ఉండాలి గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలో 32వ డివిజన్ బీరనకుంది భరత్ నగర్‌లోని మహిళా కమ్యూనిటీ హాల్‌లో సిరి స్వచ్ఛంద సంస్థ సేవ ఆధ్వర్యంలో మంగళవారం పర్యావరణ పచ్చదనంపర్యావరణ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ పర్యావరణ వ్యవస్థాపకులు కాజీపురం దామోదర్ మాట్లాడుతూ సష్టిలోని పర్యావరణం కలుషితం కాకుండా ఉండాలంటే మనవంతు బాధ్యత ఎంతో ముఖ్యమని ప్రతీఇంట్లో ఒక మొక్కను నాటి ఇతరులకు అవగాహనపరచాలన్నారు. మొక్కను నాటడం వలన మనమే కాకుండా మన తరతరాలు స్వచ్ఛమైన గాలిని పీల్చుకుంటూ వాతావరణం కలుషితం కాకుండా ఉంటుందన్నారు. మహిళలకు పర్యావరణ గురించి అ వగాహన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ డాక్టర్ పరికి సుధాకర్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో ఏడు చెట్లు పెంచాలి అని సూచించారు ప్రతి ఇంటి పరిశుభ్రత పాటించాలని సూచించారు. మొక్కల పెంపకంతో భావితరాల జీవితాలకు మంచి ఆరోగ్యం కల్పిస్తాయన్నారు.

ఈ కార్యక్రమంలోమహిళలు కవిత లలితా మాధవి, శ్రీజ, హరిణి, శ్వేతా, కల్పన అపర్ణ, దివ్య, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

మద్దతుగా నిలిచిన ఓటర్లకు కృతజ్ఞతలు

- **సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్**

నవతెలంగాణ-గార్ల



ఈనెల 13న పార్లమెంట్ ఎన్నికలలో ఇండియా కూటమి అభ్యర్థి పోరిక బలరాం నాయక్ కు మద్దతుగా నిలిచి ఓట్లు వేసిన మండల ఓటర్లకు ఇండియా కూటమి నాయకుడు, సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ఇండియా కూటమి అభ్యర్థి కి అధికశాతం ఓట్లు పడే విధంగా కషి చేసిన ఇండియా కూటమి లోని కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు,సానుభూతి పరులకు, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు కషి చేసిన పోలీస్,ఎన్నికల అధికారులు, సిబ్బందికి సిపిఎం మండల కమిటి నుండి ధన్యవాదాలు తెలిపారు.

విద్యుత్ షాక్ తో మహిళ మృతి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



విద్యుత్ షాక్‌తో మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని కంటాయపాలెంలో జరిగింది. సోమవారం రాత్రి 7 గంటల సమయంలో డొనుక కొమరమ్మ (70) అనే మహిళ తన ఇంటి ముం దు, బెల్లికొండ నాగమణి, బెలికొండ ఇద్దమ్మ అను అనే మహిళలు కేకలు వేయడంతో ఏమైందోనని వెళ్లి చూస్తే వారికి బట్టలు ఆరేసే దండం మెయిన్ వైరు ఫెయిలై దండంకు కరెంట్‌షాక్ వచ్చి పడిపోగావారిని రక్షించే క్రమంలో మతురాలైన డొనుక కొమరమ్మ అట్టి వైరును తొలగించే క్రమంలో ఆమెకు ప్రమాదవశాత్తు కరెంటుతగిలి అక్కడికక్కడే చనిపోగా నాగమణి, ఇద్దమ్మలకు బలమైన గాయాలయ్యాయి. మృతురాలి కుమారుడు కొమురయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పిల్లల రాజు తెలిపారు.

ఇంటి నిర్మాణం నిలిపివేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

ఇంటి నిర్మాణాన్ని ఆపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండలంలోని నాంచారిమడూరు గ్రామానికి చెందిన బండారి సునీల్ పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారసత్వంగా వచ్చిన మా భూమిలో ఇంటి నిర్మాణం చేపడుతుండగా మాపెద్దనాన్న, అతని కుమారులు ఇంటి నిర్మాణాన్ని ఆపాలని అధికారులకు లేఖలు రాస్తూ పత్రిక విలేక రులకు తెలుపుతూ మమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నాడని అతనిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు విన్నవించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-గార్ల

మండలంలోని పాతపోచారం గ్రామానికి చెందిన గోపి-సరిత అనే దంపతులు సంవత్సరం వ్యవధిలోనే అనారోగ్యంతో చనిపోగా మృతుల కుమారుడికి పోచారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రూ.5వేల ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందించారు. మతుల కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ మనోధైర్యం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగాల నాగేశ్వరరావు, పసుపులేటి వెంకటేశ్వర్లు, బయ్యా సురేష్, అనిల్,పి. వినయ్ తదితరులు ఉన్నారు.



ఎంపీ సెల్వరాజ్ మృతి ఉద్యమాలకు తీరనిలోటు

నవతెలంగాణ-హన్మకొండ

సీపీఐ నాయకులు తమిళనాడులోని నాగపట్టిణం పార్లమెంటుసభ్యులు కామ్రేడ్ యం.సెల్వరాజ్ అనారోగ్యంతో మృతిచెందడం అత్యంత బాధాకరమని బీకేఎంయూ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. నాలుగు సార్లు పార్లమెంటు సభ్యులుగా ఎన్నికై పార్లమెంటులో రైతు కూలీల అన్ని వర్గాల ప్రజల వాణిని వినిపించిన నిస్వార్థప్రజానాయకుడు సెల్వరాజ్ కు జోహార్లు అర్పించారు. పేదలకు సాగు భూముల కోసం ఇళ్ల స్థలాల కోసం వ్యవసాయ కార్మిక సంక్షేమ పథకాల కోసం అనేక పోరాటాలకు వారు నాయకత్వం వహించి తమిళనాడులో బలోపేతమైన వ్యవసాయ కార్మిక ఉద్యమాన్ని నిర్మించారన్నారు. 2019లో నాగపట్టిణంలో ఘనంగా నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత జాతీయ సమావేశాల్లో ఆహ్వాన సంఘ అధ్యక్షుడిగా సెల్వరాజ్ చేసిన ప్రసంగం దేశ నలుమూలల నుండి వచ్చిన ప్రతినిధులను ఎంతగానో ఉత్తేజపరిచింది. ఆ ప్రభావంతో దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మికోద్యమం బలపడిందన్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన సెల్వరాజ్ విద్యార్థి దశలోనే సామ్యవాదసిద్ధాంతవైపు ఆకర్షితులై విద్యార్థి ,యువజన, కార్మిక కర్షక ఉద్యమాలలో పాల్గొని అంచలంచలుగా ఎదిగి కుల మతాలకు అతీతంగా సమాజ అభివద్ధి కోసం కషిచేసి గొప్ప పార్లమెంటేరియన్ గా పేరు తెచ్చుకున్నారన్నారు.

వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఆయనఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని వెంకట్రాములు నేటి యువతరానికి విజ్ఞప్తి చేశారు.

నిరుపేదకు అండగా నీలిమ హాస్పిటల్ యాజమాన్యం

- ఎమ్మెల్యే 'పల్లా'కు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు

నవతెలంగాణ-బచ్చన్నపేట

బ్రెయిన్ ఆపరేషన్‌తో బీద వ్యక్తిని కాపాడిన నీలిమ హాస్పిటల్ యాజమాన్యనికీ ఆ కుటుంబం రుణపడి ఉంటుందని కుటుంబ సభ్యులు నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం బచ్చన్నపేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన దళిత బిడ్డకు దాదాపు 20 లక్షల బ్రెయిన్ సర్జరీ నీలిమ హాస్పిటల్‌లో ఉచితంగా చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కుటుంబ సభ్యులు మీరు చేసిన సేవకు అమోఘమని నియోజకవర్గ ప్రజలలో మీపై అపురూప నమ్మకం ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇర్రి రమణారెడ్డి, గంధమల్ల నరేందర్,మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, కవం కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





ఘనంగా అష్టదళ పాద పద్మారాధన పూజ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

చిల్పూర్ మండలం బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం భక్తి శ్రద్ధలతో అష్టదళ పాద పద్మారాధన పూజ పండితుల వేద మంత్రోచ్చరణలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి. లక్ష్మీ ప్రసన్న, అర్చకులు బి.రవీందర్ శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ప్రైవేటు ఉద్యోగి మృతి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



పని ముగించుకుని ఇంటికి వెళ్తున్న క్రమంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో స్థానిక పాలకేంద్రం ప్రాంతానికి చెందిన మునుకుంట్ల రవి (37) అనే ప్రైవేట్ ఉద్యోగి దుర్మరణం చెందాడు. స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వద్ద హనుమకొండ నుండి జనగామ వైపు వస్తున్న తరిగొప్పుల మండలం సోలిపురం గ్రామానికి చెందిన దండెం ప్రతాప్ తన కారుతో రవిని వెనుక నుండి ఢీ కొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో అతను మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని నమిలిగొండ శివారులోని మోడల్ పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం 2024-25కు గాను ఈనెల 10 నుంచి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ శ్రీకాంత్ తెలిపారు. ఈమేరకు ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులలో ఒక్కో గ్రూపుకు 40 సీట్లు కలవని, ఈనెల 31 వరకు అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందని, www. tsmodelschool.com ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.



బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని నరగాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బూరుగు శ్రీను-స్వరూప దంపతుల కుమార్తె స్వాతి అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న స్వాతిని మంగళవారం బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ యూత్ అధ్యక్షుడు దేశ గాని సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కప్పల శ్రీనివాస్, నాయకులు మధు, బిక్షపతి, దండంపెల్లి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

యాక్సిడెంట్ కేసులో జైలు, జరిమానా

- తొర్రూర్ జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ(బంగ్లా)కు చెందిన ఒకరికి తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు జరిమానా విధించారని మరిపెడ ఎస్సై ఎస్‌కె తహెర్ బాబా తెలిపారు. మంగళవారం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం 2014లో మరిపెడ(బంగ్లా)కు చెందిన భూక్యా లక్ష్మణ్ తన ద్విచక్ర వాహనం మీదదంతకుంట తండా నుండి మరిపెడ బంగ్లాకు వెళ్తుతుండగా బానోత్ రమేష్ ట్రాక్టరును అజాగ్రత్తగా అతి వేగంగా నడిపి ఫణిభవాని గుడి దగ్గర ఆక్సిడెంట్ చేయగా భూక్యా లక్ష్మణ్ తీవ్ర గాయాలు కావడం వలన అక్కడికి అక్కడే మృతి చెందాడు. 2014లో మరిపెడ పోలీస్ స్టేషన్‌లో భూక్యా హెవాలీ తండ్రి మంగత్య దరఖాస్తు ఇవ్వగా అప్పటి ఎస్సై ఎన్.నాగభూషణం కేసు నమోదు చేశారు. కేసు విచారణ అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు, కోర్టులో సాక్ష్యాదారాలను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.గణేష్ ఆనంద్ వాదించారు.ఈకేసు పూర్వాపరాలు పరిశీలించిన తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత బానోత్ రమేష్‌కు సంవత్సరం జైలు శిక్షతో పాటు 1500 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. కోర్టు కానిస్టేబుల్ రామ్ నారాయణను డీఎస్పీ సురేష్, సీఐ హతిరాం, ఎస్ఐ తహెర్ బాబాలు అభినందించారు.

జర్నలిస్ట్ అయోధ్య రామయ్యపై దాడి... పోలీసులకు ఫిర్యాదు



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మండలం గాంధీపురం గ్రామంలో మే 13న ఎన్నికల వార్తల కవరేజీ కోసం జర్నలిస్ట్ వి.అయోధ్య రామయ్యపై అల్లరి మూకలు వేల్పుల రాజు, పున్ని ప్రసాద్ దాడి చేసినట్లు మహబూబాబాద్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వేల్పుల రాజు తన ద్విచక్ర వాహనాన్ని రామయ్యకు అడ్డుగా పెట్టి దాటికి ప్రయత్నం చేశారు. దాంతో అయోధ్య రామయ్య అతను కూర్చుని ఉన్న ద్విచక్ర వాహనాన్ని వదిలి భయంతో పరుగులు తీశాడు. రాజు ద్విచక్రవాహంతో అయోధ్య రామాను వెంబడించి దాడి చేశాడు. భయాందోళనతో గురైన అయోధ్య రామయ్య గ్రామంలోని ఓ ఆర్ఎంపీ ఇంట్లోకి వెళ్లి తల దాచుకున్నారు. మళ్ళీ ఆ ఇంట్లోకి వచ్చి రాజు దాడి చేసాడు. మానుకోటలోని వైయస్సార్సీపీ కాలనీకి చెందిన పున్ని ప్రసాద్ అనే వ్యక్తి ఆదేశాల మేరకే రాజు తనపై భౌతికంగా దాడి చేశాడని రామయ్య తెలిపారు. వారిద్దరి నుండి తనకు ప్రాణహాని ఉందని అయోధ్య రామయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వారి నుండి తనకు రక్షణ కల్పించాలని, తనపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రామయ్య పోలీసులను కోరారు. రామయ్యపై జరిగిన దాడిని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, జర్నలిస్టులు, సంఘాలు ఖండించాలని కోరారు.

మదనాపురం గ్రామంలో చేరికలు..

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని మదనాపురం గ్రామంలో బీఆర్ఎస్ నుండి బిజెపి రాష్ట్ర నాయకులు లింగాల సుధీర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నాసం రాజు, రైతు కోఆర్డినేటర్ అల్లాడి స్వామిలు చేరారు. వీరితోపాటు మాలోత్ బాలు తాళ్లపల్లి వెంకన్న, నాసం మల్లయ్య, నాసం యాకయ్య, కొండ్లె హరికృష్ణ, మునికుంట్ల దీపక్, ఎండి షరీఫ్, మునుకుంట్ల శోధన, పబ్బతి శ్రావణ్, యూత్ అధ్యక్షులు చేగొండ హరీష్, నాసం రాంబాబు, పబ్బతి రాంబాబు, బొమ్మగాని రాజేష్, చేగొండ రాజులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో రైతుల తిప్పలు..!

- ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం
- 1638 సన్న రకం ధాన్యం కొనుగోలులో మిల్లర్ల కొర్రీలు
- అకాల వర్షాలతో రైతులు హరిగోస
- రైతుల అవస్థలు పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ధాన్యం కొనుగోళ్లలో జాప్యంతో అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. డివిజన్‌లోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినా ఇప్పటికీ కొనుగోళ్లు మందకొడిగా కొనసాగుతున్నాయి. ఫలితంగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు. దీంతోపాటు అకాల వర్షాలతో రైతులు ధాన్యం తడిచి ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం ధాన్యాన్ని ఎండబెట్టడం సాయంత్రం మబ్బులకు టార్పాలిన్‌లు కప్పడం గత 15 రోజులుగా ఇదే జరుగుతుంది. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై పక్షం రోజులు గడుస్తున్నా కొనుగోళ్లు మాత్రం ఊపందుకోవడం లేదు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేపడతామని ప్రకటించి నెల రోజులు గడుస్తున్నా ధాన్యం సేకరణ జరగడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు సెంటర్లలో ధాన్యం పోసి 15 రోజులు అవుతున్నా నేటికీ ధాన్యం సేకరణ జరగడం లేదని రైతులు వాపోతున్నారు. అకాల వర్షాలు వచ్చి ధాన్యం ఎక్కడ తడిసి మొలకలు వస్తాయేమోనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం సేకరణ కోసం రైతులు తూర్పార పట్టడం, ఎండబెట్టడం, తేమ చూడడం, లాంటి కొర్రీలు పెడుతుండడంతో రైతులు కొనుగోలు సెంటర్ల వద్ద ప్రైవేటు వ్యక్తులకు ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తొర్రూరు డివిజన్‌లోని నెల్లికుదురు, తొర్రూరు, పెద్దవంగర



తదితర మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి రైతులు ఉదయం నేర్పడం, సాయంత్రం మబ్బులకు టార్పాలిన్లు కప్పడం తప్పడం లేదు. 1638 సన్నరకం దాన్యం మిల్లర్లు ధాన్యాన్ని దించుకోవడంలో ఇబ్బందులు పెడుతున్నారని కొనుగోలు సెంటర్ నిర్వాహకులు రైతులకు తెలుపుతున్నారు. అధికారులు ముందుచూపుతో వ్యవహరించకుండా రైతులను ఇబ్బందులు గురి చేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఐకెపి, పిఎసిఎస్‌ల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు చేస్తున్నప్పటికీ ఏటా ధాన్యం సేకరణలో జాప్యం జరుగుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

సన్న రకం ధాన్యం కొనుగోలులో మిల్లర్ల ఇబ్బందులు

సన్న రకం ధాన్యమైన 1638 రకం దాన్యం కొనుగోలు చేయడంలో అధికారులు దిగుమతి చేసుకోవడంలో మిల్లర్లు ఇబ్బందులు పెడుతున్నారని రైతులు తెలుపుతున్నారు. మండలంలోని చీకటయపాలెంలో 1638అనేరకం ధాన్యాన్ని పండించిన రైతులు కొనుగోలు సెంటర్ల ద్వారా మిల్లర్లకు తీసుకువెళ్తే దిగుమతి చేసుకోవడంలో మిల్లర్లు ఇబ్బందులు పెడుతున్నారు.చిన్నవంగర పరిధిలోని ఒక మిల్లు తొర్రూర్‌లోని ఒక మిల్లు ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడంలో ఇబ్బంది పెడుతున్నారు. దీనిపై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దృష్టికి తీసుకుపోగా సంబంధిత యజమానులతో ఫోన్లో మాట్లాడిన ఫలితం లేకుండా పోతుందని రైతులు తెలిపారు.

మిల్లర్ల పై చర్యలు తీసుకోవాలి : పల్లె దయాకర్, రైతు, చీకటాయపాలెం



1638 అనే సన్నరకం ధాన్యాన్ని చిన్న వంగర వాసవి మిల్లుకు తీసుకువెళ్లగా రెండు రోజులుగా ఇబ్బందులు పెట్టి దిగుమతి చేసుకోవడంలో ఇబ్బందులు పెట్టడంతో ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా సంబంధిత అధికారి మిల్లు యజమానితో మాట్లాడగా మిల్లు యజమానులు సీఎం రేవంత్ రెడ్డి చెప్పినా కూడా నేను దిగుమతి చేసుకోను ఏం చేసుకుంటావో చేసుకో అని చెప్పడంతో ఆ ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారస్తులకి 2000 రూపాయలకు తెగ అమ్ముకున్నానని రైతు దయాకర్ తెలిపారు. వర్షాకాలంలో దొడ్డు రకాల కొనుగోలులో ఇలాగే ఇబ్బంది పెట్టారు. అప్పుడు దొడ్డు రకం కొనుగోలు చేయమన్నారు. సన్న రక పంట పండించి ఇప్పుడు తీసుకువస్తే వీటికి కూడా ఇలా ఇబ్బందులు పెడుతున్నారు. ఇటువంటి మిల్లర్లపై ప్రభుత్వం అధికారులు చర్యలు తీసుకోవాలని రైతు కోరారు.

మానుకోట పార్లమెంటులో ఎవరి ధీమా వారిదే..?!

- కాంగ్రెస్ నేతల్లో అత్యుత్సాహం
- బీఆర్ఎస్‌లో గెలుపు ప్రగల్భాలు
- బీజేపీ నాయకులు గాయబ్
- ఊసేలేని ఉక్కు పరిశ్రమ ఏర్పాటు
- హామీలు లేవు... అభివృద్ధి ఫలాలు లేవు
- గాలిలో మేడలు కట్టిన అభ్యర్థులు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలో ఈసారి ఎన్నికలు చిత్ర విచిత్రంగా ముగిశాయి. బరిలో ఉన్న 23 మంది అభ్యర్థులు ఎప్పుడు ఎక్కడ ఎలా ప్రచారం చేశారో అంతు చిక్కని పరిస్థితి నెలకొంది. బరిలో ఉన్న అభ్యర్థులకు ఎండ దెబ్బ తాకలేదు... చొక్కాలు నలగలేదు... అత్యంత సున్నితంగా ఇస్త్రీ చొక్కాలు నలగకుండా విలాసవంతమైన వాహనాలు దిగకుండానే ప్రచారం ముగించారు. ఏదీ ఏమైనప్పటికీ పార్లమెంట్ ఎన్నికల ముగియడంతో తమ గృహాలకు చేరుకోవడానికి సిద్ధమయ్యారు.

మహబూబాబాద్ బరిలో ఉన్న 23 మంది అభ్యర్థులలో ప్రధాన పార్టీల అభ్యర్థులు ముగ్గురు మహబూబాబాద్ జిల్లాకు చెందిన వారు కాదని చెప్పక తప్పదు. ఆ ముగ్గురిలో ఒకరు ములుగు జిల్లాకు చెందిన వారు కాగా మరో అభ్యర్థి వరంగల్ జిల్లాకు చెందిన వారు కాగా హనుమకొండ జిల్లాలో నివాసం ఉంటున్నారు. ఇంకో అభ్యర్థి హైదరాబాద్ ఢిల్లీ కేంద్రంగా నివాసం ఉంటున్నారు. వారి కుటుంబ సభ్యులు ఎవరు కూడా జిల్లాలో నివాసం ఉండడం లేదు. ఈ క్రమంలో ఇంత కాలంగా ఎన్నికలలో హడావిడి చేసిన నాయకులు కుటుంబ సభ్యులకు గడపడానికి ఇంటిదారి పట్టారు.

గెలుపు మాదే అంటూ బీఆర్ఎస్ ప్రగల్బాలు

చింత చచ్చినా... పులుపు చావని... చందంగా చావు తప్పి కన్ను లొట్ట పోయిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంకా భవిష్యత్తుపై గంపెడు ఆశతో బీరాలు పలకడం హాస్యాస్పదం. గత అసెంబ్లీ ఎన్నికలలో మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలో చిత్తుచిత్తుగా ఓడిపోయిన బీఆర్ఎస్ నాయకులు ఈ పార్లమెంటు ఎన్నికల్లో గెలుపు మాదే అంటూ కాలర్ ఎగరవేస్తున్నారు. ఎన్నికలు జరిగినా ఐదు నెలల కాలంలోనే కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని ఆరోజు అప్పుడు అటు ఓటు వేసిన శ్రేణులు ఈరోజు ఇప్పుడు మాకు ఓటు వేశారంటూ కొత్త నినాదంతో అంకెల గారడీతో ఒక్క ఓటుతోనైనా మేమేం గెలుస్తామంటూ బీరాలు పలుకుతున్నారు. ఎన్నికల ముందు వరకు ఏ ఒక్కరోజు ఒక వేదికపై కలవని ఆ నలుగురు ఒకేసారి ఒకే వేదికపైన ఉండి మేమే గెలుస్తామంటూ సవాల్ చేస్తున్నారు. మునిగిపోయే పడవలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు తమది స్టీమర్ అని ఎప్పటికీ మునిగే ప్రసక్తి లేదంటూ టైటానిక్ కథలు చెబుతున్నారు. జూన్ 4 నాడు ఎవరి బండారం ఏమిటనేది బయటపడనుంది.

గాలిని నమ్ముకున్న కాంగ్రెస్ నాయకులు

మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు రాష్ట్రంలో ఉన్న గాలి నమ్ముకొని గాలిలో మేడలు కట్టేశారు. తాత్కాలికంగా మేడలు కట్టినట్టు కనిపించిన భవిష్యత్తులో ఆ మేడలకు బీటలు పడకు తప్పదు అనేది రాజకీయ సత్యం. గత అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య రీతిలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం అదే గాలి ఇంకా వీస్తుండడంతో కాంగ్రెస్ నాయకులు రెపరెపలాడుతున్నారు. ఇల్లు అలకగానే పండుగ కాదు అన్నట్టుగా గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన ఓట్ల శాతంతో ఈ ఎన్నికల్లో కూడా సునాయసంగా గెలుస్తామని ధీమాతో మొక్కుబడిగా ప్రజలకు ముఖం చూపించారు. కలిసి వచ్చిన కమ్యూనిస్టుల పొత్తు వారికి చేదోడు కానుంది.

బీఆర్ఎస్ ప్రజల్లో ఉన్న వ్యతిరేకత కాంగ్రెస్‌కు కలిసి వచ్చిందే తప్ప కాంగ్రెస్ నాయకులు మోనార్కులని ప్రజా సేవకులు అని పార్టీ కోసం ప్రజల కోసం ఆస్తులు కుటుంబాలు త్యాగాలు చేశారని ఓట్లు వేసిన పరిస్థితి కాదనేది రాజకీయ నాయకుల విశ్లేషణ. ఎలాగూ కాంగ్రెస్ గాలి ఉన్నది రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ఫేస్ వ్యాల్యూతో ఓట్లు పడతాయి అనే ధీమాతో కాంగ్రెస్ నాయకులు మొక్కుబడిగా ప్రచారాలు నిర్వహించారు.

ఆ పార్టీలో సఖ్యత అనేది నేతి బీరకాయలో నెయ్యి ఉన్నంత శాతం అని చెప్పక తప్పదు. మైసూర్ బజ్జీలో మైసూర్ ఉండదు... కాంగ్రెస్ నాయకులలో సఖ్యత ఉండదు... అనేది జగమెరిగిన సత్యం. కాంగ్రెస్ నాయకులవన్నీ ఆర్థిక సంబంధాలు అనేది రాజకీయ నాయకుల విశ్లేషణ. ఏదైనాప్పటికీ కలిసి వచ్చిన కాలానికి నడిచి వచ్చిన కొడుకు పుట్టిన చందంగా కాంగ్రెస్‌కు కాలం కలిసి రానుందా..!

బీజేపీ నాయకులు గాయబ్

దేశంలో 10 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి నాయకులు మహబూబాబాద్ పార్లమెంటు ఎన్నికల్లో గాయబ్ అయినట్లుగా ప్రచారం జరుగుతుంది. ఆ పార్టీ నాయకులు ఎక్కడ ప్రచారం చేశారనేది ఎవరికి అంతు చిక్కని ప్రశ్నగా మారింది. అసెంబ్లీ ఎన్నికల ముందు కనివిని ఎరుగని రీతిలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ మహబూబాబాద్‌లో సభ నిర్వహించారు. ప్రజలు తండోపతండాలుగా వెళ్లి నరేంద్ర మోడీని చూసి వచ్చారు. దేశంలో నరేంద్ర మోడీ వాయిస్ హిందుత్వాదం అయోధ్య రాముడు తమను గెలిపిస్తాడని ఆశల పల్లకిలో బిజెపి నాయకులు ఉన్నారు. అందుకే కాబోలు ఆ అభ్యర్థి మానుకోటలో ఎక్కడ కనిపించని పరిస్థితి నెలకొంది. పోలింగ్ రోజు కూడా ఆ పార్టీ అభ్యర్థి ఎక్కడ కనిపించని పరిస్థితి నెలకొంది.

ఎన్నికల ముందే బిజెపిలో చేరిన పార్టీ అభ్యర్థి ఆ తర్వాత అక్కడ తనకు సరైన ప్రాతినిధ్యం ప్రాధాన్యత దక్కడం లేదని అసంతృప్తిగా ఉన్నట్టు ప్రచారం జరుగుతుంది. ఆదివాసి గిరిజనులను సన్నిహితంగా ఉంటూ ఇతర గిరిజన సామాజిక వర్గాలను దూరం పెడుతూ వస్తుందని రాజకీయ విమర్శ ఉంది. ఆదివాసి హేతర సామాజిక వర్గానికి చెందిన నాయకులు ఆ పార్టీలో ఇమడ లేకపోతున్నారు. అదే క్రమంలో బిజెపి నాయకులు ముందుగానే కాడి ఎత్తేసినట్లుగా ప్రచారం జరుగుతుంది.

ఊసే లేని ఉక్కు పరిశ్రమ నినాదం

మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలో ఉన్న ఏకైక పారిశ్రామిక నినాదం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కదా రెండు దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై అనేక సర్వేలు సమీక్షలు కమిషన్లు నిర్వహించాయి. కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో ఉద్యమాలు ధర్నాలు, రాస్తారోకోలు, మానవహారాలు, పాదయాత్రలు నిర్వహించారు. కేసీఆర్, కేటీఆర్‌లు ముందుకు వచ్చి జిందాల్ లేదా సింగరేణి పరిశ్రమ ఆధ్వర్యంలో ప్రైవేట్ భాగస్వామ్యంతో ఉక్కు ప్రశ్న ఏర్పాటు చేస్తామని కూడా హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో సీపీఎం ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం 50 వేల కరపత్రాలు ముద్రించి పంచారు.

రాజకీయంగా ఉక్కు పరిశ్రమ నినాదం చేయడం కోసం తీవ్రంగా కృషి చేశారు. అన్ని రాజకీయ పార్టీలు అభ్యర్థులను ఉక్కు పరిశ్రమ ఏర్పాటును ఎజెండగా చేయడం కోసం తమ వంతు కృషి చేశారు. ఆ స్థాయిలో ఉక్కు పరిశ్రమపై అభ్యర్థులు స్పందించినట్లు కనిపించడం లేదు. ఏది ఏమైనా అప్పటికే రాజకీయ నాయకుల భవిష్యత్తు తేలాలంటే జూన్ 4 వరకు నిరీక్షించిన తప్పదు.

వారాంతపు సంత లేక చింత..!

- ఇతర జిల్లాలకు వెళ్తున్న మండల వాసులు
- రాత్రి వేళ ప్రయాణం, ప్రమాదాలపై ఆందోళన
- మండలంలో సంత ఏర్పాటు ఎవరికీ పట్టదా..?

నవతెలంగాణ-పెద్దవంగర

పల్లె జీవనానికి ప్రతీకలు వారాంతపు సంతలు. మనిషికి అవసరమైన అన్ని వస్తువులు ఇక్కడ అందుబాటులో ఉంటాయి. ఇప్పటికీ ఎక్కువ మంది వారపు సంతల్లో వస్తువుల కొనుగోలు చేయడానికే ఇష్టపడతారు. నిత్యావసరాలు, సాగుకు అవసరమయ్యే సామగ్రి, పశువులు, కోళ్లు, మేకలు, గొర్రెలు... ఇలా ఒకటేమిటి అన్నిరకాల వస్తువులు వారపు సంతల్లో దొరుకుతాయి. స్థానికంగా రైతులు పండించిన కూరగాయలు, ఆహార ఉత్పత్తులు, పప్పు దినుసులతో పాటు కుటుంబ అవసరాలకు వినియోగించే దాదాపు అన్ని రకాల వస్తువుల క్రయ విక్రయాల కోసం ప్రజలు సంతకు వెళ్తున్నారు. అయితే పెద్దవంగర మండలానికి సంత ఏర్పాటు చిరకాల వాంఛగానే మిగిలిపోయింది. మండలం ఆవిర్భవించి 8 సంవత్సరాలైన వారంతపు సంత లేక మండల వాసులు ఇతర జిల్లాలకు వెళ్లాల్సిన దుస్తితి ఏర్పడింది. ఇప్పటికైనా అధికారులు, పాలకులు దృష్టి సారించి మండలంలో వారాంతపు సంత ఏర్పాటు కోసం ప్రత్యేక చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు.

జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా పెద్దవంగర మండలం 2016 అక్టోబర్‌లో నూతన మండలంగా ఆవిర్భవించింది. మండలంలో 10 రెవెన్యూ గ్రామాలతో పాటుగా 10 తండాలు గ్రామపంచాయతీలుగా ఉన్నాయి.మండలంలో 27, 823 వేల జనాభా నివసిస్తుంది. వీరిలో స్త్రీలు 13,920, పురుషులు 13,903 మంది ఉన్నారు. మండలంలో మొత్తం 8,596 నివాస గృహాలు ఉన్నాయి. 10, 576 చదరపు కిలోమీటర్ల మండల విస్తీర్ణం కలదు. మండలం ఏర్పడి 8 సంవత్సరాలు అవుతున్నా వారాంతపు సంత లేక మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాగా మండలంలో రంగీ తండా, రామచంద్రు తండా, పోచారం, రెడ్డికుంట తండా, సర్పంచ్ తండా, కిష్టు తండా, కాంద్య తండా తదితరుల తండాల్లోని గిరిజనులు ఎక్కువగా కూరగాయల సాగు చేస్తున్నారు. మండలంలో ఏడాదికి 104 ఎకరాల్లో కూరగాయలు పండిస్తున్నారు. వీటితో పాటుగా సుమారు 1200 ఎకరాల్లో పండ్లతోటలు సాగుచేస్తున్నారు. రైతులు పండించిన కూరగాయలు, పండ్లు అమ్మకాల కోసం ఇరత ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. సౌకర్యాలు ఉన్న కూడా మండలంలో సంత ఏర్పాటుకు ఎవరు పట్టించుకోవడం లేదు.

ఇతర జిల్లాలకు వెళ్తున్న మండల వాసులు..

మండలం ఏర్పడి సుదీర్ఘ కాలమైనా వారాంతపు సంత లేకపోవడంతో ప్రజలు మండల సరిహద్దుల్లోని సూర్యాపేట జిల్లా(జలాల్‌పురం-ఆదివారం) 10 కిలోమీటర్లు, (తిరుమలగిరి-బుధవారం) 22 కిలోమీటర్ల, జనగాం జిల్లా (కొడకండ్ల-గురువారం) 15 కిలోమీటర్ల, (పాలకుర్తి-సోమవారం) 30 కిలోమీటర్లతో పాటుగా, స్వంత జిల్లా మహబూబాబాద్ (తొర్రూరు- మంగళవారం) 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న సంతలకు వెళ్తున్నారు.

ఆయా సంతలు మండల కేంద్రం నుండి 10 కిలోమీటర్లు దూరం పైనే ఉండడం వల్ల మండల ప్రజలు సంతకు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు. మరి కొంతమంది ప్రజలు అధిక ధరలకు ఇంటి వద్దకు వచ్చే కూరగాయలు కొనుగోలు చేస్తున్నారు. మండల కేంద్రంలో వారాంతపు సంత ఏర్పాటు (శుక్రవారం) చేయడం ద్వారా మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఎవరు పట్టించుకోవడం లేదు : సాకి కరుణాకర్ (కొరిపల్లి)



సంత ఏర్పాటు కోసం ఎవరు పట్టించుకోవడం లేదు. ఇంటి ముందుకు వచ్చే కూరగాయలను అధిక ధరలకు విక్రయిస్తున్నాం. జలాల్ పురం సంతకు వెళ్లడానికి దూరభారం కావడంతో ఇబ్బందులు పడుతున్నాం. పెద్దవంగరలో సంత ఏర్పాటు చేయాలి.

అమ్ముకోవడానికి ఇబ్బందులు : జాటోత్ సునీత, రంగీ తండా



నాకున్న కొద్దిపాటి పొలంలో కూరగాయలు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాను. పండించిన కూరగాయలను అమ్మడానికి సంత లేక ఇబ్బందులు పడుతున్నాం.తక్కువ ధరలకు తొర్రూరు, తిరుమలగిరి మార్కెట్‌లో విక్రయించాల్సి వస్తుంది.పెద్దవంగరలో సంత ఏర్పాటు చేయడం ద్వారా నేరుగా కూరగాయలు అమ్ముకుంటాం.

చొరవ చూపాలి : జాటోత్ గోపాల్ నాయక్, సర్పంచ్ తండా



వారాంతపు సంతలు ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి. పల్లె వాసులు కుటుంబ అవసరాలకు వారానికోసారి సరిపడా సరుకులను, కూరగాయలను తెచ్చుకునేందుకు వారాంతపు సంతలకు వెళ్తున్నాం. దగ్గర పట్ల సంత లేక ఇబ్బందులు పడుతున్నాం. మండల కేంద్రంలో సంత ఏర్పాటుకు అధికారులు, పాలకులు చొరవ చూపాలి.

భయపడుతూ కూరగాయలకు : చిలుక సతీష్, పెద్దవంగర



నేను తాపీ మేస్త్రి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాను. కుటుంబ అవసరాలకు ప్రతి వారం సంతకు వెళ్తాను. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయపడుతూ సంతకు వెళ్లాల్సి వస్తుంది. మండల కేంద్రంలో సంత ఏర్పాటు చేయడం ద్వారా అందరికీ సౌకర్యవంతంగా ఉంటుంది.



పంట సమూహాల ఏర్పాటుకు రైతులకు ప్రభుత్వం అన్ని విధాల తోడ్పాటునందిస్తుంది. మండల కేంద్రానికి 10 కిలోమీటర్ల పరిధిలోని రైతులుఎక్కువ విస్తీర్ణంలో కూరగాయలు పండిస్తే, పంటల సమూహాల ద్వారా మార్కెటింగ్ చేయడానికి అవకాశం ఉంటుంది. తద్వారా అధిక దిగుబడితో పాటుగా, రైతులు సులభంగా కూరగాయలు అమ్ముకోవచ్చు.

– రాకేష్, ఉద్యాన శాఖ అధికారి, తొర్రూర్

పాలకుర్తి నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు చేస్తాం

- ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీ రెడ్డి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

పాలకుర్తి నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు ఇక ముందు కూడామళ్ళీ చేస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని, ఇన్చార్జ్ అనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. మంగళవారం నాంచారి మడూర్ శివారు రెడ్డి గార్డెన్‌లో వీట స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మదర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. వీటా ఫౌండర్ యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ అమ్మలందరినీ ఇలా కలుసుకోవడం చాలాసంతోషంగా ఉందనితెలిపారు. ఈ సందర్భంగా మాతృమూర్తులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణాధ్యక్షుడు సోమ రాజశేఖర్, లింగాల వెంకటనారాయణ గౌడ్, నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వారంలో రెండు రోజులు డ్రైడే నిర్వహించాలి

- డీఎంహెచ్‌వో డాక్టర్ బి.కళావతి బాయ్



నవతెలంగాణ-మహబూబాబాద్

వారంలో ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే నిర్వహించాలని, గృహ పరిసరాలతో పాటు ఆవాస పరిసరాలు శుభ్రం చేసుకోవాలని మహబూబాబాద్ డిఎంహెచ్ఓ డాక్టర్ బి.కళావతి బాయ్ అన్నారు. మంగళవారం డోర్నకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చాప్ల తండా గ్రామ పంచాయతీ పరిధిలోని ధరావత్ తండాను కళావతి భాయి సందర్శించారు. ఈ మధ్యకాలంలో ధరావత్ తండాలో ఐదు డెంగు పాజిటివ్ కేసులు నమోదు అవడం జరిగిందని, తండాను సందర్శించి డెంగ్యూ వ్యాధి నివారణ చర్యలపై సూచనలు చేశారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమాలు చేపట్టాలని, నీటిని నిల్వ ఉండకుండా జాగ్రత్తలు చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ నాగేశ్వర్ రావు, డాక్టర్ శ్రవణ్, డోర్నకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి, ఇన్చార్జి డిపిహెచ్ఎన్‌వో మంగమ్మ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వైఫల్యాలతోనే నా గెలుపు

- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత



నవతెలంగాణ-మహబూబాబాద్

కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికలలో ఓటర్లకు అరచేతిలో వైకుంఠం చూపి ఇచ్చిన 6 గ్యారంటీలో అమలు కాకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి పెరిగిపోయి బీఆర్ఎస్ ఆదరించారని గెలుపు నాదేనని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కవిత అన్నారు. మంగళవారం మహబూబాబాద్‌లో కవిత తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మహబూబాబాద్ పార్లమెంటు స్థానంలో తాను మరోసారి విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.ఎంపీ ఎన్నికల్లో పోలైన ఓట్లు బీఆర్ఎస్‌కు అనుకూలంగా పడ్డాయని, పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఓటర్ల నుంచి మంచి స్పందన వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో ప్రజల్లో కాంగ్రెస్ పై అసంతృప్తి ఉందని, బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు నేటికీ ప్రజల్లో ఉన్నాయని అన్నారు. మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ నామినేషన్ రోజు నుండి బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో వచ్చి ప్రచారంలో పాల్గొన్నారు. కవిత గెలుపుకు ఎంతో ఉత్సాహంగా పనిచేశారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేలు ఓడిపోయినప్పటికీ ఈపార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి కవిత గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలుతమతరపున పోరాడే గొంతుకు కావాలని కవితను గెలిపించడానికి ఉత్సాహంగా పని చేశారని అన్నారు. కాంగ్రెస్, బీజెపి అభ్యర్థులు ఎన్నికల ఎన్నికల అప్పుడే కనపడతారని ఆ తర్వాత మచ్చు కూడా కనిపించారని ఎద్దేవా చేశారు.

ఎమ్మెల్సీ రవీందర్ రావు మాట్లాడుతూ ఓటర్ల మనోభావాలు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా స్పష్టంగా కనిపించాయని, యువత కోయ సామాజిక వర్గం కాంగ్రెస్‌కు దూరం అయ్యాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 100 రోజులలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఇచ్చిన హామీని విఫలం చెందారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మారినేని వెంకన్న పాల్గొన్నారు.

సక్సెస్ మాదే ప్రజలే మెజార్టీ చెబుతారు

- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచి తీరుతుందని సక్సెస్ మాదేనని ఎంత మెజార్టీ అనేది ప్రజలే చెబుతారని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జెన్నరెడ్డి భరత్ చంద్ రెడ్డి ధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పోరిక బలరాం నాయక్ మీడియాతో మాట్లాడారు. గత రెండు నెలలుగా నాకోసం, నా గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన మహబూబాబాద్ పార్లమెంటు ఇంఛార్జి మంత్రి, పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గ ఎమ్మెల్యేలకు, కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, మిత్రపక్షాలకు కృతజ్ఞతలు తెలిపారు. జూన్ 4న వెలువడే ఎన్నికల ఫలితాలలో తల్లి సోనియా గాంధీ ఆశీస్సులతో, మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజల దీవెనలతో నేను ఎంపీగా గెలుస్తున్నాను అన్నారు. నా కోసం కష్టపడిన ప్రతీ ఒక్క కార్యకర్తకు అండగా ఉంటానని తెలిపారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు రాహుల్ గాంధీ ప్రకటించిన సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు చేసి తీరుతామని అన్నారు. తెలంగాణలో అధిక పార్లమెంట్ స్థానాలు గెలుచుకోవడం ద్వారా రైతులకు గిట్టుబాటు ధరలు సాధిస్తామని విద్యార్థులకు ఉన్నత విద్యారంగాల అవకాశాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్, మండలాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

S. No	No. & Name of Assembly Segment	No. of Electors				Votes Turnout				
		Male	Female	Others	Total	Male	Female	Others	Total	Percentage
1	101-Dornakal (ST)	109279	113626	7	222906	83676	84375	2	168053	75.39
2	102-Mahabubabad (ST)	126000	132904	46	258850	91457	92932	21	184410	71.24
3	103-Narsampet	115253	120587	9	235849	88446	92209	4	180659	76.60
4	109-Mulugu (ST)	113742	119422	27	233191	79097	83337	9	162443	69.66
5	110-Pinapaka (ST)	99886	103809	5	203700	70192	71236	4	141432	69.40
6	111-Yellandu (ST)	109988	115305	4	225097	78112	80536	2	158650	70.48
7	119-Bhadrachalam (ST)	72994	79681	8	152583	51324	54053	6	105383	69.02
TOTAL		747836	784424	106	1532366	542304	558678	48	1101030	71.85

మానుకోట పార్లమెంట్‌లో 71.85 పోలింగ్

- అత్యధికంగా నర్సంపేటలో - అత్యల్పంగా భద్రాచలంలో పోలింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలో ఈ సార్వత్రిక ఎన్నికల్లో 71.85 పోలింగ్ నమోదైనట్లు మహబూబాబాద్ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. గత 2019 ఎన్నికలతో పోలిస్తే ఈసారి పోలింగ్ శాతం పెరిగిందని చెప్పక తప్పదు. 2019 ఎన్నికల్లో మానుకోట పార్లమెంటు పరిధిలో 62.88 శాతం నమోదు కాగా ఎన్నికలు 71.85 శాతం నమోదైంది. గత అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ఇది ఐదు శాతం తక్కువగా ఉంది. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. అందులో అత్యధికంగా నర్సంపేట నియోజకవర్గంలో 76.60 శాతం పోలింగ్ నమోదు కాగా అతి తక్కువగా భద్రాచలం నియోజకవర్గంలో 69.02 శాతం పోలింగ్ నమోదైంది. అలాగే గత అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబాబాద్ నియోజకవర్గంలో 75 శాతం పోలింగ్ నమోదు కాగా ఈ పార్లమెంట్ ఎన్నికల 71.24 మాత్రమే నమోదైంది. అలాగే గత అసెంబ్లీ ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గంలో 79 శాతంపైగా పోలింగ్ నమోదు కాక ఈ పార్లమెంట్ ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గంలో 75.39 మాత్రమే నమోదైంది. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఓటింగ్ శాతం తగ్గిందని చెప్పక తప్పదు.



రుణగ్రస్తులు తమ ఆధార్‌ను సమర్పించాలి

- సొసైటీ చైర్మన్ మధుకర్ రెడ్డి

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని సొసైటీలో సంఘ సభ్యులుగా ఉండి రుణం పొందిన రైతులు వారి ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్‌ను సొసైటీ కార్యాలయంలో సమర్పించాలని సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంఘంలో మొత్తం 2875 రైతులు సభ్యతం కలిగి ఉండగా, వీరికి పూర్తిగా రుణమాఫీ కొరకు దీనికి డిసిసిబి ఖమ్మం వారు రైతుల యొక్క పూర్తి వివరాలు అడగటం జరిగిందని తెలిపారు. రైతులు తమ ఆధార్ కార్డు, పోన్ నంబర్‌ను సంఘంలో అందించాలని కోరారు. 2878 మంది రైతులలో 280 మంది రైతుల ఫోన్ నంబర్, ఆధార్ వివరాలు లేవని, వివరాలు లేని 280 మంది రైతులు తమ వివరాలు సంఘంలో సమర్పించనట్లైతే వీరికి రుణమాఫీ వర్తించదని, తద్వారా రైతులు నష్టపోతారు. కావునా రైతులందరూ గమనించి సకాలంలో వివరాలు సంఘంలో సమర్పించి సహకరించగలరని కోరారు. ఈ సమావేశంలో సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,వేల్పుల శ్రీనివాస్, నాయకులు సూరం సుధాకర్ రెడ్డి, తమ్మిశెట్టి వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన పొడుగు సుమన్ పిడుగుపాటుకు గురై మృతి చెందగా వారి కుటుంబానికి, మిరియాల పెంట గ్రామానికి చెందిన పొడుగు హరిప్రసాద్ అనారోగ్యంతో మృతి చెందగా వారి ఒక్కో కుటుంబానికి 3,000 రూపాయల చొప్పున 6,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సనప సోమేశ్, మాజీ సర్పంచ్ గలిగ వెంకన్న, మంగీలాల్, భాస్కర్, రవి తదితరులు పాల్గొన్నారు.

సారయ్య కుటుంబానికి పరామర్శ...

మండలంలోని వెంకట్రాంపురం గ్రామ పంచాయతీలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొగలగాని సారయ్య మంగళవారం ప్రమాదవశాత్తు ఇంటి పై నుండి కింద పడి మృతి చెందారు. వారి మృతదేహాన్ని కాంగ్రెస్ మహబూబాబాద్ పార్లమెంట్ కోఆర్డినేటర్ (లీగల్‌సెల్)గుగులోత్ కిషన్ నాయక్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ రాము నాయక్ సందర్శించి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, గ్రామాధ్యక్షులు వళ్ళల వెంకన్న, అత్తునూరి కొండయ్య, జక్కుల దేవేశ్వర్ రావ్, కొండూరి రవి తదితరులు పాల్గొన్నారు.



ఓటర్ నుంచి ఈవీఎంలకు చేరిన అభ్యర్థుల భవిష్యత్తు..!

- ఊపిరి పీల్చుకున్న యంత్రాంగం
- యాత్రలు, ఫామ్ హౌస్‌ల వైపు 'నాయక్'ల చూపు
- తిరుగు దారి పట్టిన వలస జీవులు



నవతెలంగాణ-మహబూబాబాద్

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గత నెల రోజులుగా క్షణం తీరిక లేకుండా అనుక్షణం ఆందోళనగా గడిపిన అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. ఎన్నికలు ప్రారంభమైన నాటినుంచి షెడ్యూల్ విడుదల,నామినేషన్ వేసిననాటి నుంచి జిల్లాలో రాజకీయ సందడి ప్రారంభమైంది. ఎన్నికల ప్రశాంతంగా ముగియడంతో అధికారులు, ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత నెల రోజులుగా పోటీ చేసిన అభ్యర్థులు వారి గెలుపు కోసం తీవ్రంగా ప్రయత్నించిన వివిధ పార్టీల నాయకులు ఆటవిడుపు కోసం ఎదురుచూస్తున్నారు. జూన్ నాలుగున కౌంటింగ్ నేపథ్యంలో ఈ 20 రోజులపాటు తీర్థయాత్రలు, ఫామ్ హౌస్‌లో విశ్రాంతి తీసుకోవడానికి సిద్ధమవుతున్నారు. పిల్లలకు 20 రోజులుగా సెలవులు ఉన్నప్పటికీ ఎన్నికల నేపథ్యంలో ఎక్కడికి తీసుకెళ్లలేక సతమతమైన పార్టీల నాయకులు ఇప్పుడు టూర్‌లకు సిద్ధమవుతున్నారు. ఒకవైపు మండుతున్న ఎండల నేపథ్యంలో శీతల ప్రదేశాలైన ఇతర రాష్ట్రాలకు దేశాలకు కూడా ఎగురుకుంటా వెళ్లడానికి వ్యూహరచన చేస్తున్నారు. అలాగే ఉపాధ్యాయులు మినహా ఇతర శాఖలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులకు కొన్ని రోజులుగా సెలవులు పెట్టడానికి వీలు దొరకలేదు.అనారోగ్య పరిస్థితులు, కుటుంబ పరిస్థితులు ఉన్నప్పటికీ సెలవులు ఇవ్వని పరిస్థితి నెలకొంది.ఈక్రమంలో ఎన్నికల ప్రశాంతంగా ముగియడంతో వారం రోజులపాటు సెలవులు పెట్టి కుటుంబ సభ్యులతో విహారయాత్రలకు వెళ్ళడానికి ప్లాన్ చేస్తున్నారు. వచ్చే వారం రోజులపాటు అధికార యంత్రంగా ఉద్యోగులు వీలైనంత ఎక్కువమంది సెలవులు పెట్టే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఇటు ఎండాకాలం అటు వర్షాకాలం ప్రారంభం కావడంతో గాలి దుమారాలు, వర్షాలు ప్రారంభం కావడంతో ప్రజల పరిస్థితి అయోమయం కానుంది.ఇంకా వేసవి కాలం ముగియనప్పటికీ అప్పటికే వర్షాకాలం ప్రారంభమై వర్షాలు కురుస్తున్నాయి. ఇంతవరకు అధికార యంత్రాంగం వర్షాకాల ప్రణాళికలు వేసే ప్రణాళికలు రూపొందించలేదు. ఎన్నికల హడావిడిలో పడి రాబోయే విద్యా, వ్యవసాయ ప్రణాళికలకు సమీక్షలు కూడా నిర్వహించని పరిస్థితులు నెలకొన్నాయి.

తిరుగుబాటు పట్టిన వలస జీవులు...

మహబూబాబాద్ పార్లమెంటు ఎన్నికలు పూర్తి కావడంతో నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో ఓట్లు వేయడం కోసం వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చిన వలస జీవులు తిరుగుప్రయాణంఅయ్యారు. ఈక్రమంలో మహబూబా బాద్ రైల్వే స్టేషన్, బస్టాండ్ ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. మహబూబాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ఇల్లందు, భద్రాచలం, పినపాక వరకు ప్రయాణం చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఓటు వేయడం కోసం హైదరాబాదు, వరంగల్, కలకత్తా, బొంబాయి ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చిన ప్రజలు తిరుగు ప్రయాణం అయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానే ఓటు వేయడానికి వచ్చిన దారి ఖర్చులు, నజరాణాలు ముడుతాయని ఆశతో వచ్చిన వారికి నిరాశ ఎదురైంది. మరికొంతమంది కార్మికులు తమ కుటుంబ సభ్యులను ఇండ్ల వద్ద వదిలి ఒక్కరే పనికి వెళ్లడానికి సిద్ధమవుతున్నారు. ఏదీ ఏమైనా ఎన్నికలు ప్రశాంతంగా ముగియడం ఎంతో జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు ఊపిరి పీల్చుకున్నారు.

ఈవీఎంలో అభ్యర్థుల భవిష్యత్తు...

ఇంతకాలంగా ఓటరు చేతిలో ఉన్న ఓట్లు ఈవీఎంలకు చేరాయి. ఈ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను ఎలాగైనా తమ గల్లాలో వేసుకోవాలని ప్రయత్నించిన అభ్యర్థుల ప్రణాళికలు పూర్తి అయ్యాయి. ప్రజల చేతిలో ఓటు ఉండడంతో అటు ప్రభుత్వం, ఇటు అధికార యంత్రాంగం పజలతో చాలా సమయస్ఫూర్తిగా సంయమనంతో వ్యవహరించారు. ఓట్లు పూర్తి కావడంతో మిషన్ భగీరథ నీళ్లు వస్తాయో రావో..? విద్యుత్ ఉంటుందో..? లేదో..? అని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. నెలకు టెన్షంగా వచ్చే బియ్యం, పింఛన్లు ఎప్పుడు వస్తాయో..? అని ఆవేదన గురవుతున్నారు. ఎట్టకేలకు ప్రజల చేతిలో ఉన్న ఈవీఎంలకు చేరడంతో అభ్యర్థులు ఊపిరి పీల్చుకున్నారు

ఓటు ఎటు పడింది..?

- లెక్కలు వేసుకుంటున్న అభ్యర్థులు, లీడర్లు
- క్యాడర్‌తో మాట్లాడి వివరాల సేకరణ

నవతెలంగాణ-తొర్రూరు

పోలింగ్ ప్రక్రియ ముగియడంతో అభ్యర్థులు గెలుపు ఓటములపై లెక్కలు వేసుకుంటున్నారు. వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో పాలకుర్తి సెగ్మెంట్ ఒకటి. పాలకుర్తి సెగ్మెంట్లోని ఆరు మండలాల పరిధిలో ఏ పార్టీకి ఎన్ని ఓట్లు వస్తాయ్ అన్నదానిపై అంచనాలు కడుతున్నారు. పోలింగ్ శాతం పెరగడంతో ఎవరికి లాభం, ఎవరికి నష్టం అన్న విషయాల పైన జోరుగా చర్చించుకుంటున్నారు. వరంగల్ లోకసభ నియోజకవర్గం నుండి 42 మంది అభ్యర్థులు బరిలో ఉన్నా.. ప్రధానంగా కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య, బీఆర్ఎస్ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్, బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్‌ల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. పాలకుర్తి నియోజకవర్గంలో మాత్రం కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య పోటీ నెలకొంది. బిజెపికి నియోజకవర్గంలో ఓట్ల శాతం పెరుగుతుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. మూడు ప్రధాన పార్టీలు ఎన్నికలను సవాల్‌గా తీసుకొని నెల రోజులుగా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. సభలు, సమావేశాలు, రోడ్‌షోలు, ర్యాలీలు, కార్నర్ మీటింగ్‌లతో హోరెత్తించారు. బిజెపి తరఫున తొర్రూర్‌లో జరిగిన సభలో రాజస్థాన్ సీఎం భజంలాల్ శర్మ, జిల్లా, నియోజకవర్గస్థాయి నాయకులు, బీఆర్ఎస్ తరఫున మాజీ సీఎం కేసీఆర్ రోడ్ షో, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, హరీష్ రావు సభలు, కాంగ్రెస్ తరఫున పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి, నియోజకవర్గ స్థాయి నాయకులు ఎన్నికల ప్రచార సభలు, సమావేశాల్లో పాల్గొన్నారు. విజయం కోసం శ్రమించారు. సోమవారం పోలింగ్ ముగియడంతో గెలుపు, ఓటములపై లెక్కలు కట్టే పనిలో నిమగ్నమయ్యారు. కార్యకర్తలతో మాట్లాడుతూ ఏ ప్రాంతంలో ఏ పార్టీ వైపు ఓటర్లు మొగ్గు చూపారనే వివరాలు తెలుసుకుంటున్నారు. నిఘా వర్గాల వారిని అడిగి తమకు ఏ మేరకు ఓట్లు రావచ్చున్న దానిపై ఆరా తీస్తున్నారు. గెలుపు ఓటమిల గురించి మెజారిటీపై ఇప్పటికే ఆయా పార్టీలు ఒక అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. కాగా కౌంటింగ్ వచ్చే నెల నాలుగున ఉండడంతో అప్పటి వరకు ఫలితాల కోసం నిరీక్షణ తప్పదు.



అఖిలపక్షం ఆధ్వర్యంలో జర్నలిస్టుల నిరసన

- అంబేద్కర్‌కి వినతి పత్రం అందచేత

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని ఓ దినపత్రిక విలేకరి నాయిని ఇంద్రారెడ్డిపై జరిగిన దాడికి నిరసనగా మంగళవారం మండలంలోని అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రజాపందా నాయకుడు ముల్కరి జగ్గన్న అనే వ్యక్తి మండలంలో రిపోర్టర్‌గా పని చేస్తున్న నాయిని ఇంద్రరెడ్డిపై దాడీ చేయడాన్ని అఖిల పక్ష పార్టీలు ఖండించారు. లోకసభ ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రం వద్ద విధుల్లో ఉన్న జర్నలిస్ట్ పై జరిగిన దాడిని ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు ఖండించారు. రిపోర్టర్ పై దాడి చేసిన అతని పై పోలీసులు హత్య యత్నం కేసు నమోదు చేయాలని నేతలు డిమాండ్ చేశారు. ఈ దాడి నీ నిరసిస్తూ బయ్యారం అఖిల పక్ష నేతలు, బయ్యారం ప్రెస్ క్లబ్ సభ్యులు నల్ల బ్యాడ్జిలు ధరించి అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలిపి వినతిపత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుమన్ రెడ్డి, ఉప్పలపాటి దినేష్, ప్రెస్ సభ్యులు ప్రకాష్ రెడ్డి, నర్సింహా రావు, వెంకటేశ్వర్లు, నర్సయ్య, చంద్ర మౌళి, నవీన్, సంపత్, భయ్యా గణేష్, మహేష్, వెంకట్రామ్, మునేందర్, వినయ్, కపిల్, సిపిఎం నాయకులు వల్లలా వెంకన్న, మోహన్, పిడిఎస్యూ రాకేష్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు తుడుం వీరభద్రం, బిజెపి మండల నాయకులు వన్నం రామారావు, కాంగ్రెస్ నాయకులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, మధుకర్ రాజు, బీఆర్ఎస్ నాయకులు కీర్తి ఉదయ్, కంబాల లెనిన్, తోట గోపి, దావ శ్రీకాంత్, గణేష్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామంలో మృతి చెందిన కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందజేసినట్లు ఎన్‌జిఎఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. మంగళవారం మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో మృతుడు చింతకుంట్ల సోమయ్య మృతి చెందడం పట్ల సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ఎన్జీఎఫ్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో ఎవరు మృతి చెందిన ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ఈ ఎన్జిఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో బియ్యం అందించే కార్యక్రమాన్ని గత కొన్ని ఏండ్ల నుండి నిర్వహిస్తున్నామని అన్నారు. నిరుపేద కుటుంబాలను ఆదుకోనడమే ఎన్‌జిఎఫ్ సంస్థ లక్ష్యమని తెలిపారు. పేద విద్యార్థులను విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామాభివృద్ధి జరగాలంటే విద్య, వైద్యం, ఆరోగ్యం ముఖ్యమని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్స్ ఎస్కే అజీమ్, వేములకొండ ఉమేష్, రాపాక ప్రవీణ్ కుమార్, సంస్థ సభ్యులు బొల్లు అశోక్, బొల్లు రమణ, చిర్ర వెంకన్న, జెల్ల ఉపేందర్, పెరుమాండ్ల సుమన్, రాపాక నవీన్, ఎండి షరీఫ్, నలమాస శ్రీపాల్, దొంతుల హరీష్, సింగారపు యాకన్న, అక్కెర శ్రీనివాసాచారి, కుటుంబ సభ్యులు సైదులు, ఉపేందర్, ఎల్లమ్మ, ఐలమ్మ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



అర్డీవోపై చర్య తీసుకోవాలి : యూటీఎఫ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఎన్నికల నిబంధనల ప్రకారం టిఏడిఏ చెల్లించాలని అడిగినందుకు ఉపాధ్యాయులపై పోలీసులతో బలప్రయోగం చేయించి లాఠీచార్జి చేయించిన నారాయణ ఖేడ్ ఆర్డీఓపై చర్య తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ మహబూబాబాద్ జిల్లా కమిటీ తరపున అధ్యక్ష కార్యదర్శులు ఏ.మురళీకృష్ణ ఎస్కే యాకూబ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు నిబంధనల ప్రకారం రెమ్యూనరేషన్ చెల్లించాలని అడిగినందుకు ఉపాధ్యాయులపై పోలీసులతో లాఠీ చార్జి చేయించడం సమంజసం కాదన్నారు. ఆర్డీవో, పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఒకే రకమైన రెమ్యూనరేషన్ ఇవ్వాలని, పిఒ, ఎపిఒలకు రోజుకు రూ.600, ఒపిలకు రూ.400 ప్రభుత్వం జిఒ నెం. 619 ని ఈ నెల 11న విడుదల చేసింది అన్నారు. ఆ ఉత్తర్వుల ప్రకారమే మెదక్ నియోజకవర్గం పరిధిలోని మెదక్, నర్సాపూర్, సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాల్లో పిఒ, ఎపిఒలకు రూ.3150లు చెల్లించగా, నారాయణఖేడ్‌లో రూ. 2400 మాత్రమే ఇచ్చారు. ఒకే పార్లమెంట్ నియోజకవర్గంలో రెమ్యూనరేషన్ చెల్లింపులో తేడా ఎందుకని ప్రశ్నించినందుకు టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టిలక్ష్మారెడ్డి, ఇతర ఉపాధ్యాయులపై ఆర్డీఒ ఆదేశాల మేరకు పోలీసులు విచక్షణా రహితంగా లాఠీచార్జి చేసి ఉపాధ్యాయులను గాయపరిచారు.



ప్రతిభ విద్యార్థులకు ప్రేరణ...
భవిష్యత్ తరాలకు చేయూత, ప్రోత్సాహకం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని తౌర్యతండా ఉమ్మడి మహమూద్‌పట్నం పరిధిలో మంగళవారం పది, ఇంటర్ పరీక్షల్లో 80 శాతంపైన ఫలితాలు సాధించిన 28 మంది ప్రతిభ చూపిన విద్యార్థులకు, వారి తల్లితండ్రులకు, మిషన్ విద్య విజ్ఞాన్ సేవలో భాగంగా సన్మానం చేసి, ఎగ్జిక్యూటివ్ ఫైల్, పెన్, బుక్స్, డిక్షనరీ గిఫ్ట్‌గా ఇచ్చి, ప్రేరణ సదస్సు నిర్వహించినట్లు ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ రవిందర్ ఎడిఇ, మోహన్ టెలీకామ్ సీనియర్ రీసెర్చ్ ఇంజనీర్ తెలిపారు. విద్య, జీవితంలో పెట్టుకోవాల్సిన లక్ష్యంపైన శ్రద్ధ చూపాలని, విద్యార్థులు ఒక గమ్యాన్ని ఏర్పాటు చేసుకొని, రోజు ప్రయత్నం చేయాలని అప్పుడే జీవితాన్ని మంచిగా మలుచుకోవచ్చు అని అన్నారు. విద్యార్థుల మేలు, చేయూత కొరకు టీం మిషన్ విద్య విజ్ఞాన్ ఎప్పుడు అందుబాటులో ఉంటుందని, ప్రతి సంవత్సరం విద్య, ఉపాధి, ఆరోగ్యం, ప్రకృతి పరిరక్షణ పైన సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఎప్పుడు ఏ గైడెన్స్ కావాలి అనుకున్న, తమ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మోహన్ 8971085157 వాట్సాప్ నెంబర్‌కి సంప్రదించాలని సూచించారు.ప్రతిభ చూపిన విద్యార్థులు, తమ భవిష్యత్ లక్ష్యం గ్రామ ప్రజలతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య కుమార్ ఎజిఎమ్ హౌసింగ్, డాక్టర్ దేవేందర్, యాకుబ్ బ్యాంకు, డాక్టర్ మహేష్ ప్రొఫెసర్, మోహన్ సీనియర్ రీసెర్చ్ ఇంజనీర్, నెహ్రూ విఒఎ, హరికృష్ణ, బాలకృష్ణ, కేతన్, భరత్, స్వామి, గ్రామ ప్రజలు, ఉద్యోగుల బృందం, విద్యార్థులు, వాలంటీర్స్ పోలీస్ శ్రీనివాస్, అసిస్టెంట్ చీఫ్ మేనేజర్ ఉపేందర్, ఎడిఇ కృష్ణ, సీనియర్ మేనేజర్ రమేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్, బ్యాంకు మేనేజర్ అశోక్, డిప్యూటీ తహసీల్దార్ అనిల్, ఇస్రో శాస్త్రవేత్త మహేందర్, బ్యాంకు మేనేజర్ వెంకన్న, ఐఐటి గాంధీనగర్ కరుణాకర్, మైనింగ్ ఇంజనీర్ నవీన్, సభ్యులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షులు ముంజల భిక్షపతిగౌడ్

నవతెలంగాణ- ములుగు

ఇటీవల కురిసిన భారీ వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వరి ధాన్యానికి మద్దతు ధర ప్రకటించాలని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల భిక్షపతి గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ములుగు మండలంలోని సర్వాపూర్ గ్రామంలో తడిసిన వరి ధాన్యాన్ని కల్లాలను మంగళవారం ఆయన పరిశీలించి



మాట్లాడారు. తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని, రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని అన్నారు. లేదంటే పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకుంటే రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. లోతట్టు ప్రాంతాల రైతులు ప్రకృతి పరంగా కురిసిన వర్షాల కారణంగా వరి ధాన్యాన్ని చాలా నష్టపోయారని, ప్రభుత్వం రైతులకు మద్దతు ధర ప్రకటించి వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అన్నారు. రైతులు సంవత్సర కాలం కష్టపడి శ్రమర్చి వరి ధాన్యాన్ని పండిస్తే చివరకు గిట్టుబాటు ధర కూడా రావడం లేదని వాపోయారు. ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ డాక్టర్ చల్లగురుగుల భాస్కర్, సర్వాపూర్ మాజీ ఉపసర్పంచ్ రాజ నరసింహులు, గౌడ సంఘం ములుగు మండల అధ్యక్షులు గుండెబోయిన సంతోష్ గౌడ్, ఎమ్మార్పీఎస్ టీఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు ఎల్ అశోక్, రవి, దస్నూరి నారాయణస్వామి, దల్లూరి ఆనందం, తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి మహర్థశ



నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి మహర్థశ వచ్చింది. రూ.47లక్షలతో చురుకుగా పనులు కొనసాగుతున్నాయి. మండల ప్రజా పరిషత్ కార్యాలయ అభివద్ధికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు రూ.47లక్షలు మంజూరు చేయగా ఆ పనులను ప్రారంభించారు. కార్యాలయం వరకు సీసీ రోడ్డు. కార్యాలయంలో విద్యుత్ మరమ్మతులు, డోర్లు, కిటికీల మరమ్మతు, కలరింగ్, టేబుల్స్, కుర్చీలు, ఫ్యాన్లు, తదితర అభివద్ధి పనులు చకా చకా జరుగుతున్నాయి. ఈ పనులు మరో 15 రోజుల్లో పూర్తి కానున్నట్టు తెలిసింది.


'ఆలయం'లో మహా అన్నదానం



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతా రామచంద్ర స్వామి దేవస్థానంలో హనుమాన్ మాలధారణ స్వాములకు శ్రీ రామ యువజన సంఘం అధ్వర్యంలో మంగళవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శ్రీరామ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో ఎద్దు మృత్యువాత



నవతెలంగాణ మహదేవపూర్

మహాదేవపూర్ గ్రామంలో దొడ్డిపట్ల మధుకు చెందిన రెండు ఎద్దులు మేత కోసం రోజుమాదిరిగా మంగళవారం తోలుకెళ్లాడు. ఎడపల్లి గ్రామ శివారులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు ప్రమాదవశాత్తు తాకి ఒక ఎద్దు విద్యుద్ఘాతానికి గురై మృత్యువాత పడింది. దాని విలువ సుమారు రూ.లక్ష 10వేలు ఉంటుంది. ఎద్దు మృతితో వ్యవసాయ పనులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని, తనను ఆదుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం నష్ట పరిహారం అందజేయాలని బాధిత రైతు వేడుకున్నాడు.

హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ- ములుగు

ములుగు మండలం మల్లంపల్లి గ్రామ హనుమాన్ దేవాలయంలో గ్రామానికి చెందిన హనుమాన్ భక్తులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎడ్ల అనిల్ రెడ్డి, మూల గణేష్‌రెడ్డి మంగళవారం చందనోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా సీనియర్ నాయకులు బాదం ప్రవీణ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు ,కాంగ్రెస్ నాయకులు గొర్రె కుమార్, శ్యామ్‌రావు, బీఆర్ఎస్ నాయకులు ద్రోణాచారి, మొర్రి రాజు యాదవ్ పాల్గొన్నారు.

ప్రభుత్వం అండగా ఉంటుంది

మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుందని భూపాలపల్లి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ఎడ్లపల్లి గ్రామపంచాయతీ శభాష్‌నగర్ గ్రామానికి చెందిన గుంటోజు లచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు మంగళవారం ఎడ్లపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు జంగిడి సమ్మయ్య ఆధ్వర్యంలో మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాగ్రెస్ నాయకులు జనగామ బాపు,మెరుగు శ్రీనివాస్,దుబ్బేట నగేష్,పిల్లమర్రి వెంకటస్వామి, దుబాసి రాజయ్య పాల్గొన్నారు.



దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయం

- రాష్ట్రంలో 12 ఎంపీ సీట్లు కాంగ్రెస్ గెలుస్తుంది
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి



నవతెలంగాణ-మల్హర్‌రావు/మహాదేవపూర్

దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమని, రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అవడం, ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో 12 నుంచి 14 కాంగ్రెస్ పార్టీ ఎంపీ సీట్లు గెలుపొందడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆహ్వానం మేరకు మంథని నియోజక వర్గంలోని కాటారం మండలం ధన్వాడ గ్రామంలో శ్రీ దత్తాత్రేయ శివ పార్వతుల మూడవ వార్షికోత్సవ వేడుకలకు ఆయన హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రి శ్రీదర్ బాబు, ఎమ్మెల్యేలు అడ్డురి లక్ష్మన్‌కుమార్, విజయ రమణరావు, మక్కాన్ సింగ్ ఠాకూర్, గండ్ర సత్యనారాయణ రావు, ప్రేమ్ సాగర్‌రావుతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ప్రజలు ఓటుతో తగిన బుద్ధి చెప్పనట్లుగా తెలిపారు. దేశంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉన్నదని, దేశ ప్రజలు మతతత్వ పార్టీ బీజేపీకి కర్రుకాల్చి వాత పెట్టి, ఇండియా కూటమిని ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఐదు న్యాయ గ్యారెంటీలు సైతం అమలవుతాయన్నారు. అనంతరం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500 లకే సబ్సిడీ వంట గ్యాస్,రూ.10 లక్షలతో ఆరోగ్యశ్రీ ఇప్పటికే నాలుగు గ్యారెంటీలు అమలు చేశామని అన్నారు. త్వరలో మరో రెండు గ్యారెంటీలైన రైతు రుణమాఫి, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఆసరా పింఛన్లు అమలు చేస్తామన్నారు.

శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో పూజలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దన్వాడలో శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని మంగళవారం



డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యేలు విజయరమణ రావు, మక్కాన్ సింగ్, ప్రేమ్ సాగర్‌రావు, గండ్ర సత్య నారాయణ దర్శించుకున్నారు. ఆలయ 3వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యేలను స్వామి వారి శేష వస్త్రాలతో మంత్రి శ్రీధర్ బాబు సన్మానించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దుద్దిళ్ల శ్రీనుబాబు, అరెపల్లి మోహన్, బండ గణేష్, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎస్సిసెల్ అధ్యక్షుడు దండు రమేష్, ఎంపీపీలు చింతలపల్లి మలహల్‌రావు, సమ్మయ్య, సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, వొన్న తిరుపతిరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు రాహుల్, గడ్డం క్రాంతి, జంగిడి శ్రీనివాస్, కొండ రాజమ్మ, బడితేల రాజయ్య, పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



భట్టీ విక్రమార్కకు సన్మానం

మంథని నియోజక వర్గంలోని కాటారం మండలం ధన్వాడ గ్రామంలో శ్రీ దత్తాత్రేయ, శివపార్వతి, గణపతి, ఆదిత్య నందికేశ్వర భక్తాంజనేయ ఆలయ 3వ వార్షికోత్సవ కార్యక్రమం మంగళవారం జరిగింది. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరు కాగా దుద్దిల్ల శ్రీను బాబు ఘన స్వాగతం పలికారు. ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు స్వగ్రామం ధన్వాడలో దత్త గుడి వార్షికోత్సవం వేడుకల్లో పాల్గొన్న అయనను శ్రీను బాబు స్వాగతం పలికి సన్మానించారు. మంథని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రైతులు అధైర్య పడొద్దు అండగా ఉంటాం

- తడిచిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం : ఎమ్మెల్యే జీఎస్సార్

నవతెలంగాణ-గణపురం

రైతులు అధైర్య పడొద్దని, అకాల వర్షంతో తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు (జీఎస్సార్) భరోసా ఇచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంలో తడిచిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. రైతులకు చేతికందే దశలో అకాల వర్షం మూలంగా వరి పంట పూర్తిగా దెబ్బతిందని తడిచిన ధాన్యం మొలక వచ్చిందని అన్నారు. ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు మంత్రి. కమిషనర్‌తో మాట్లాడానని అన్నారు. ధాన్యం కొనుగోలు సెంటర్ రైతుల ముందే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడగా తడిచిన ధాన్యం కొంటామన్నారు.



దెబ్బతిన్న పంటలను సర్వే చేయించి రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, వైస్ ఎంపీపీ అశోక్, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, కోఆప్షన్ సభ్యుడు చోటే మియా, సొసైటీ చైర్మన్ కుమార్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దూడపాక శంకర్, కట్కూరి శ్రీనివాస్, వడ్లకొండ నారాయణ, గంగాధర్‌రావు, ప్రశాంత్, దుర్గయ్య, కష్ణ, మార్క కుమార్, గుర్రం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

పటిష్ట నిఘా కొనసాగించాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

ఈవీఎం, వీవీప్యాట్స్ భద్రపరచే గోదాము వద్ద 24 గంటలు పటిష్ట నిఘా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. మంగళవారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలోని ఈవీఎం స్ట్రాంగ్ రూమును అనంతరం ఈవిఎం, వీవీ ప్యాట్ భద్రపరిచే గోదామును ఆయన పరిశీలించి మాట్లాడారు. సి, డి కేటగిరీలకు చెందిన రిజర్వుడ్ ఈవీఎంలను, వీవీ ప్యాట్‌లను స్ట్రాంగ్ రూము నుండి ప్రధాన ఎన్నికల గోదాముకు తరలించినట్టు



చెప్పారు. 244 బ్యాలెట్ యూనిట్లు, 84 కంట్రోల్ యూనిట్లు అలాగే 130వీవీ ప్యాట్లను ఈశీఎం, వీవీ ప్యాట్ భద్రపరిచే గోదాములో పటిష్ట భద్రత నడుమ భద్రపరిచినట్లు తెలిపారు. అనంతరం గోదాములో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించి, తనఖీ రిజిస్టర్‌లో సంతకాలు చేశారు. గోదాం పరిసరాలలో ఉన్న పిచ్చి మొక్కలు, ఏదేని వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మంగిలాల్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్, ఎన్నికల విభాగం డీటీ అబ్బాస్, రాజకీయ పార్టీల ప్రతినిధులు చిన్నాల ప్రవీణ్, కురేటి మునేందర్, అంబాల శ్రీనివాస్, పాల్గుణ రావు తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌లకు ఈవీఎంల తరలింపు పూర్తి

- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి

నవతెలంగాణ- ములుగు

స్ట్రాంగ్ రూమ్‌లకు ఈవీఎం యంత్రాల తరలింపు ప్రక్రియ పూర్తయిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి తెలిపారు. మంగళవారం ములుగు అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించిన ఈవీఎం యంత్రాలను ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి మహబూబాబాద్ జిల్లా కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్‌కు తరలింపు



ప్రక్రియను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిణి, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు) పి శ్రీజతో కలిసి పరిశీలించి జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ములుగు అసెంబ్లీ సెగ్మెంట్‌లకు సంబంధించిన ఈవీఎం యంత్రాలను మంగళవారం ఉదయం ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి మహబూబాబాద్ జిల్లా కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూములకు తరలించి భద్రపరిచామని తెలిపారు. ఈ ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కె సత్యపాల్‌రెడ్డి, కార్యాలయ పరిపాలన అధికారి రాజ్‌కుమార్, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎంపీడీఓ

- కలెక్టర్‌కు చొక్కాల గిరిజనుల ఫిర్యాదు

నవతెలంగాణ-వెంకటాపురం

మండల పరిధి చొక్కాల గ్రామ సమీప నదిలో ఇసుక రీచ్ నిర్వహణకు గ్రామ సభ జరిగి రెండు నెలలు దాటుతుందని, గ్రామసభ తీర్మాన నివేదికను ఐటిడిఏ పీఓకు అందజేయడంలో స్థానిక ఎంపీడీఓ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని, విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని చొక్కాల గిరిజనులు కోరారు. మంగళవారం ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి ఫిర్యాదు చేసి విలేకరులతో మాట్లాడారు. చొక్కాల గ్రామ సమీపంలో గోదావరి నదిలో ఇసుక రీచ్ నిర్వహణ కొరకు భద్రాచలం ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్ ఆదేశాల మేరకు మండల స్పెషల్ అధికారి, ఎంపీడీవో, పిసా కోఆర్డినేటర్ లు చొక్కాల పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామసభ నిర్వహించారన్నారు. పంచాయతీలోని 120 మంది ఆదివాసి గిరిజనులు ఉండగా 110 మంది హాజరయ్యారన్నారు. కాగా ఇసుక రీచ్ నిర్వహణకు రెండు సొసైటీలు పోటీ పడగా చేతులు ఎత్తే పద్ధతిలో ఓటింగ్ నిర్వహించారన్నారు. శ్రీదుర్గాదేవి సొసైటీకి 89 ఓట్లు రాగా, శ్రీ సమ్మక్క సొసైటీకి 21 ఓట్లు వచ్చాయని అన్నారు. మెజార్టీ ఆధారంగా తీర్మానం చేసిన అధికారులు, రెండు నెలలు గడుస్తున్నా ఆ తీర్మానాన్ని భద్రాచలం ఐటిడిఏ పీఓకు నివేదించడంలో జాప్యం చేస్తున్నారన్నారు. దాంతో ఇసుక రీచ్ ల ద్వారా వచ్చే ఆదాయాన్ని గిరిజనులు కోల్పోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి తమకు ఉపాధి కల్పించాలని కోరారు.

'మధు కుమార్'కు మెరుగైన వైద్య సేవలందించాలి

- టీఆర్టీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రవణ్ కుమార్, రాజునాయక్



నవతెలంగాణ - ములుగు

ఉపాధ్యాయుడు పోరిక మధుకుమార్‌కు మెరుగైన వైద్య సేవలందించాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్(టీఆర్టీఎఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోరిక శ్రవణ్ కుమార్, అజ్మీర రాజు నాయక్ ప్రకటనలో కోరారు. జిల్లాలోని బూరుగుపేట్ ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు పోరిక మధుకుమార్ భద్రాచలం ఎన్నికల విధులకు వెళ్లిన సందర్భంగా బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి పడిపోయాడన్నారు. ఆదివారం రాత్రి ఖమ్మం ఆస్పత్రిలో చేర్పించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్య సేవల కోసం హైదరాబాద్ బేగంపేటలోకి కిమ్స్ ఆస్పత్రికి తరలించారని అన్నారు. మధుకుమార్ కు ప్రభుత్వం తరఫున మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను కోరారు.

కార్యకర్తల కృషి మరువలేనిది : మంత్రి సీతక్క



నవతెలంగాణ- ములుగు

పార్టీ కార్యకర్తలే నా బలం, నాకు బలగం అని పార్లమెంట్ ఎన్నికల్లో వారి కృషి మరువలేనిదని మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడ్డ ప్రతి నాయకుడికి, కార్యకర్తకి ధన్యవాదాలు తెలిపారు. అలాగే బలరాంనాయక్ గెలుపు కోసం కృషి మరవలేనిదని, సహకరించిన ప్రతి ఒక్కరికీ కఋతలు తెలిపారు.

ఆరోగ్య కేంద్రంను డీఎంహెచ్ఓ తనిఖీ



నవతెలంగాణ-గోవిందరావుపేట

గోవిందరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య మంగళవారం సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సిబ్బంది నిర్వహణ పట్ల సంతప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించి ముందుండాలని పలు సూచనలు చేశారు. అనంతరం గోవిందరావుపేట పీహెచ్‌సీ పరిధి రంగాపురం ఉప ఆరోగ్య కేంద్రాన్ని(సబ్ సెంటర్) కూడా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ సునిత, హెల్త్ అసిస్టెంట్ జంపయ్య, వైద్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ పిడమర్తి రవి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా గ్రామంలో నేతాజీ డాక్టర్ పిడమర్తి రవి జన్మదిన వేడుకలు మాదిగ జేఏసీ ములుగు జిల్లా అధ్యక్షుడు అంబాల మురళి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ మాదిగ వర్గీకరణ పిడమర్తి రవితోనే సాధ్యమని అన్నారు. తెలంగాణ సబ్బండ వర్గాల ప్రజా గొంతుక డాక్టర్ రవి అని అన్నారు. ఉస్మానియాలో తెలంగాణ ఉద్యమసారధిగా, తెలంగాణ ఉద్యమంలో ముందుండి నడిచిన రవి ప్రజలకు ఆదర్శంగా నిలిచాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మాదిగ జేఏసీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

సర్వోన్నత ఆదర్శాలకు నిలువెత్తు రూపం..

సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్



నవతెలంగాణ- ములుగు

సర్వోన్నత ఆదర్శాలకు నిలువెత్తు రూపం శ్రీరామ చంద్రుడు అని సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. మంగళవారం వెంకటాపూర్ మండలం అడవి రంగాపురం (నారాయణపూర్) గ్రామంలో శ్రీరాముడి దేవాలయానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా తస్లీమా పాల్గొని ఆలయ ప్రాంగణంలో మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల వెంకటరణాచార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ బోల్నేని రామారావు, వైస్ చైర్మన్ తీగల వీరన్న, కమిటీ సభ్యులు అంగజాల రాజయ్య, వెంకటస్వామి,యుగంధర్, కుమార్, వెంకటరమణ, రాజేందర్, రవీందర్, సంతోష్, శివయ్య, తిరుపతి, రఘు, ప్రశాంత్, సంపత్, లింగయ్య, శంకర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు

జిల్లా అధ్యక్షులు అశోక్, యూత్ జిల్లా అధ్యక్షులు రవిచందర్





నవతెలంగాణ- ములుగు

పంచాయతీ రాజ్ గ్రామీణాభివద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం పార్లమెంట్ ఎన్నికల కోసం ప్రతి క్షణం కష్టపడి పని చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కుటుంబ సభ్యులకు పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా యూత్ అధ్యక్షులు బానోతు రవిచందర్, మండల అధ్యక్షులు ఎండి చాంద్ పాషా, ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల భిక్షపతి మంగళవారం కతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, మైనార్టీ సెల్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ కిసాన్ కాంగ్రెస్ నాయకులకు, మహిళలకు అభిమానులకు సోషల్ మీడియా, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అందరి సహకారంతో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి

ములుగు అసెంబ్లీ సెగ్మెంట్ లో 69.66 శాతం పోలింగ్ నమోదు
జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి
2019 పార్లమెంట్ ఎన్నికల కంటే 3.72 పోలింగ్ శాతం అధికం

నవతెలంగాణ - ములుగు

అధికారులు, సిబ్బంది, రాజకీయ నాయకులు, ప్రజలు అందరి సహకారంతో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని, మహబూబాబాద్ ఎస్టి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ములుగు శాసనసభ నియోజకవర్గంలో 69.66శాతం పోలింగ్ జరిగినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి మంగళవారం తెలిపారు. ఏజెన్సీ, తీవ్రవాద ప్రభావిత ప్రాంతమైన మన జిల్లాలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జరిగినట్లు తెలిపారు. మొత్తం 2,33,191 మంది ఓటర్లకు గాను 1,62,443 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని వెల్లడించారు. ఓటింగ్ లో పాల్గొన్న వారిలో మహిళా ఓటర్ల సంఖ్య 83,337 ఉండగా, పురుష ఓటర్లు 79,097 మంది, ఇతరులు 09 మంది ఓటు వేశారని అన్నారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలో 65.94 శాతం పోలింగ్ నమోదు గాక ఈ ఎన్నికల్లో 69.66 శాతం నమోదు అయినట్లు తెలిపారు.ములుగు నియోజకవర్గం పరిధిలో ప్రశాంత వాతావరణం నడుమ సాఫీగా పోలింగ్ ప్రక్రియ ముగిసిన దని, ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ ప్రక్రియ సక్రమంగా, సజావుగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగానికి సహకరించిన ఓటర్లకు, ప్రజలకు భాగస్వాములైన అధికార యంత్రాంగాన్ని కలెక్టర్ అభినందించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడం లో



సహకరించిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు, ఎన్నికల సమాచారం ఎప్పటి కపుడు ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవేసిన మీడియా ప్రతినిధులను అభినందించారు.



(ఫైల్)



(ఫైల్)

సమన్వయం, సమిష్టి కృషితో ఎన్నికలు విజయవంతం

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా హర్షం

నవతెలంగాణ-భూపాలపల్లి



పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగియడం పట్ల జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన మార్చి 16 నుండి మే 13వ తేదీ వరకు ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు ఎన్ని కల నిర్వహణలో జిల్లా ప్రజల సహాయ, సహకారాలు భాగస్వామ్యం మరువలేనిదని ఆయన పేర్కొ న్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతమైన జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాం టి విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం చాలా సంతోషమని అన్నారు. పోలింగ్ సమయం ఉదయం 7 నుండి సాయంత్రం 4 గంటల వరకే అయినప్పటికీ ఓటర్లు పెద్ద ఎత్తున ఎండలను సైతం లెక్కచేయక ఓటు హక్కు వినియోగించుకోవడంలో చైతన్యం చాటారని, అందువల్ల గత పార్లమెంటు ఎన్నికల కంటే 3 శాతం అధికంగా పోలింగ్ నమోదు జరిగిందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అధికారులను, అనధికారులను, జిల్లా ప్రజలను, పాత్రికేయులను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అభినందించారు.

ఎన్నికల విజయవంతం పట్ల హర్షం

నవతెలంగాణ-మహదేవపూర్

సమన్వయం, సమిష్టి కషితో పార్లమెంట్ ఎన్నికలు విజయవంతంలో మండల అధికారులు పోలీసులు హర్షం ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అధికారులను, అనధికారులను, జిల్లా ప్రజలను, పాత్రికే యులను మండల అధికారులు, పోలీసులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన మార్చి 16 నుండి మే 13వ తేదీ వరకు ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల నిర్వహణలో ప్రతి ఒక్కరూ సహకరించారని పేర్కొన్నారు. మండలంలో ఎలాంటి విఘాతం కలగకుండా ఎన్నికలు నిర్వహించారని అన్నారు.

ఎలాంటి అంతరాయం కలగకుండా

విద్యుత్ సరఫరా చేశాం...

భూపాలపల్లి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ మల్చూర్

నవతెలంగాణ- ములుగు

సార్వత్రిక ఎన్నికలకు ఎటువంటి విద్యుత్తు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశామని భూపాలపల్లి సర్కిల్ సూపెరింటెం డింగ్ ఇంజినీర్ మల్చూర్ మంగళవారం ప్రకట నలో తెలిపారు. నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్ పరిధి భూపా లపల్లి సర్కిల్, ములుగు డివిజన్ పరిధిలో ఆదివారం రాత్రి కురిసిన ఆకాల వర్షాల వల్ల ఈదురు గాలులకు చెట్లు లైన్ల పైపడి 33కేవీ ఫీడర్, 11 కేవీ పీడర్ పరిధిలో 10 స్తంబాలు, 8 ఇన్సులేటర్లు దెబ్బతిన్నాయని, 9 లైన్లు తెగి కింద పడ్డాయని అన్నారు. సోమవారం జరిగిన ఎంపీ ఎన్నికల్లో విద్యుత్ పున్నరుద్ధరణ పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టి అన్ని ప్రాంతాల్లో వి ద్యుత్ అంతరాయం జరగకుండా చర్యలు చేప ట్టామన్నారు. అకాల వర్షాల వలన మొదట ప్రభావం చూపేది విద్యుత్ శాఖ పైనేనని, నష్ట పోయేది కూడా విద్యుత్‌శాఖ అని అన్నారు. ప్రతి ఉద్యోగి విధుల్లో ఉంటూ ఆహర్నిశలు కష్ట పడి విద్యుత్ సరఫరా అందించడానికి కృషి చే సారని అభినందించారు. సీఎండీ కర్నాటి వరు ణ్ రెడ్డి కార్పొరేట్ కార్యాలయం నుండి లోడ్, విద్యుత్ సరఫరా పర్యవేక్షిస్తూ ప్రతి సర్కిల్ ఎస్ఈ, డీఈలతో మాట్లాడి ఎటువంటి



(ఫైల్)

విద్యుత్ అంతరాయం లేకుండా చూశారన్నారు. రాయ పర్తి, వర్ధన్నపేట సబ్ స్టేషన్లకు వెళ్లి అక్కడ విద్యుత్ సరఫరాను పర్యేవేక్షించారన్నారు. 132/33 కెవి పెద్దనాగారం, 132/33 కెవి ఘనపూర్ సబ్ స్టేషన్లకు వెళ్లి సిబ్బందికి దిశా నిర్ధేశం చేసారన్నారు. వినియోగదారుల సేవే లక్ష్యంగా అందరు పనిచేస్తున్నారని తెలిపారు. ప్రతి సర్కిల్ పరిధిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. విద్యుత్ సంబంధిత సమస్యల పరి ష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 0028కు గానీ, 1912కు సంప్రదించొచ్చని తెలిపారు.